




# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 7 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 74

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ అష్టమి సా.6.28, హస్త మ.12.49 నుంచి వ్యర్థం రా.11.28 నుండి 1.12 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.03 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు



# ఇక ఎదురే లేదు

- 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం
- తుది కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టిన ఇస్రో
- ఇస్రో చరిత్రలో మరో మైలు రాయి
- సూర్యుడి గురించిన మరిన్ని విషయాలు తెలుసుకునే అవకాశం
- ఐదేళ్ల పాటు ఈ ఆదిత్య ఎల్ 1 సేవలు
- 300 ఏళ్లు జీవించే రోజు దగ్గర్లోనే ఉంది
- పాడైన అవయవాలు, చనిపోయే దశలో ఉన్న జీవకణాలను మార్చడం ద్వారా జీవిత కాలాన్ని పెంచొచ్చన్న ఇస్రో చైర్మన్

*సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఆదిత్య ఎల్ 1 గమ్యానికి విజయవంతంగా చేరుకుంది. సూర్యుడి గురించిన మరిన్ని విషయాలను తెలుసుకునేందుకు పంపించిన ఆదిత్య ఎల్ 1 సంపూర్ణ విజయాన్ని సాధించింది. ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో ఇస్రో చరిత్రలో మరో మైలు రాయిగా నిలిచింది. గతేడాది సెప్టెంబర్ 2 వ తేదీన అంతరిక్షంలోకి ఎగిరిన ఆదిత్య ఎల్ 1.. చివరికి తన గమ్యాన్ని చేరింది.*

2 లో

## ప్రతిపక్షాల కలలు నిజం కానివ్వం



6 లో

- ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం
- రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

## ఒకే దేశం, ఒకే ఎన్నికల సాధ్యాసాధ్యాలు



7 లో

- దేశ ప్రజల నుంచి సలహాలు సూచనలు స్వీకరించనున్న జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఏర్పాటైన కమిటీ
- మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వం
- ఇప్పటికే లా కమిషన్ అభిప్రాయాలను తీసుకున్న కమిటీ

## క్రియాశీలకంగా కేసీఆర్



7 లో

- ఇక వ్యూహాత్మకంగా అడుగులు
- త్వరలోనే జనంతో మమేకం
- ప్రజా సమస్యలపై పోరు
- పార్లమెంట్ ఎన్నికల వేళ కీలక నిర్ణయం
- సర్కారు విధానాలను తిప్పి కొట్టాలని నిర్ణయం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మూడు క్లస్టర్లుగా తెలంగాణ

- హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతా అభివృద్ధి
- పారిశ్రామిక అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్- 2050
- సీఎం రేవంత్ రెడ్డి



7 లో

*2050 నాటికి తెలంగాణ మొత్తం పారిశ్రామిక వృాఎద్ధి జరగాలనే భవిష్యత్తు లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపొందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నామని తెలిపారు.*

## ఆ రెండు అధికార పార్టీకేనా..?

- ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన 2 ఎమ్మెల్సీలు
- ఈసీ వేర్వేరు ప్రకటనలతో డీలాపడ్డ విపక్షం
- అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ బిజీ బిజీ



7 లో

## ఫార్ములా-ఈ రేసు రద్దు

- హైదరాబాద్ లో జరగాల్సిన ఫార్ములా ఈ రేసు
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదన్న నిర్వాహకులు
- కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న స్పందన కరువే కారణం
- దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయమన్న కేటీఆర్



3 లో

*హైదరాబాద్‌లో వచ్చే నెల జరగాల్సిన ఫార్ములా-ఈ రేసు రద్దయిన సంగతి తెలిసిందే. రాష్ట ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం వల్లే రేసును రద్దు చేసినట్టు నిర్వాహకులు వెల్లడించారు. రేసు రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ... రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయమని ఆయన అన్నారు.*

## అంతే ఇంతే!




ఇలా అయితే అంగన్‌వాడీ కుటుంబాల ఓట్లు పడవేమో సార్

## లోకేష్ పిలుపు వైసీపీలో కుదుపు



2 లో

- వైసీపీ నేతలు అంది వెంకట ప్రసాద్, పల్నాటి నాగేశ్వరరావుతో పాటు 100 కుటుంబాలు టిడిపిలో చేరిక
- వైసీపీ నేతల్ని పార్టీలోకి ఆహ్వానించిన ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

## పార్లమెంట్ ఎన్నికల కోసం కమలం కసరత్తు

- నేడు, రేపు, బీజేపీ కీలక సమావేశాలు
- అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై చర్చించే అవకాశం
- ఇటీవలే లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా

*త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం బీజేపీ కసరత్తు ముమ్మరం చేసింది. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర పదా ధికారుల బాధ్యతలను పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నాయకులకు అప్పగించాలని భావిస్తోంది.*



3 లో

## వైసీపీకి గుడ్ బై చెప్పిన అంబటి



2 లో

- పార్టీని వీడుతున్నట్లు ట్విట్టర్‌లో వెల్లడించిన మాజీ క్రికెటర్
- రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడి
- త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా

## ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చంద్రబాబు నాయుడు పర్యటన

- రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ రా కదలిరా సభలు
- ఈ నెల 9న వెంకటగిరి, ఆళ్లగడ్డలో సభలు
- అదే రోజు ఉదయం ఈసీని కలవనున్న చంద్రబాబు, పవన్



2 లో



# టీడీపీ పుస్తకంలోని అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం సీఎంకి ఉందా?

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : 85 శాతం హామీల అమల్లో జగన్ రెడ్డి ఫెయిల్ అన్న టీడీపీ పుస్తకంలోని అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా? అంటూ టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. హామీల అమలుకు సంబంధించిన వాస్తవాలు వెల్లడించాకే జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని ఓట్లు అడగాలని కనకమేడల స్పష్టం చేశారు. నవరత్నాలు, మేనిఫెస్టో, పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో జగన్ రెడ్డి అమలు చేసింది కేవలం 15 శాతమేనని అన్నారు. నాలుగేళ్ల 9 నెలల జగన్మోహన్ రెడ్డి పాలన విధ్వంసకరం, నియంతృత్వం, అవినీతి, అబద్ధాలమయం అని కనకమేడల విమర్శించారు. 99 శాతం హామీలు అమలు చేశామంటూ ప్రజల్ని మోసగించడం కాదు... ముందు టీడీపీ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. మద్య నిషేధం, సీపీఎస్ రద్దు, ప్రత్యేకహోదా, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, అంగన్ వాడీ, మున్సిపల్ కార్మికుల జీతాల పెంపు హామీలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. పోలవరం, అమరావతి నిర్మాణాల మాటేమిటి? ఏటా ప్రతి రైతుకి ఇస్తామన్న రూ.12,500ల సంగతేమిటి? అని నిలదీశారు. పోలీస్ వ్యవస్థతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు జరిగిన నష్టం కంటే, జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ. రాష్ట్రం తిరిగి కోలుకోవడానికి కనీసం 15 ఏళ్లు పడుతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప రాష్ట్రానికి, ప్రజలకు భవిష్యత్ లేదు. 2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని గెలిపించి, చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రానికి విముక్తి, ప్రజలకు సంతోషం అని కనకమేడల పేర్కొన్నారు.

# ఆదిత్య ఎల్ 1 సక్సెస్



**● 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం ● తుది కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టిన ఇస్రో ● ఇస్రో చరిత్రలో మరో మైలు రాయి ● సూర్యుడి గురించిన మరిన్ని విషయాలు తెలుసుకునే అవకాశం ● ఐదేళ్ల పాటు ఈ ఆదిత్య ఎల్ 1 సేవలు**

శ్రీహరికోట... సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఆదిత్య ఎల్ 1 గమ్యానికి విజయవంతంగా చేరుకుంది. సూర్యుడి గురించిన మరిన్ని విషయాలను తెలుసుకునేందుకు పంపించిన ఆదిత్య ఎల్ 1 సంపూర్ణ విజయాన్ని సాధించింది. ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో ఇస్రో చరిత్రలో మరో మైలు రాయిగా నిలిచింది. గతేడాది సెప్టెంబర్ 2 వ తేదీన అంతరిక్షంలోకి ఎగిరిన ఆదిత్య ఎల్ 1.. చివరికి తన గమ్యాన్ని చేరింది.

గతేడాది చంద్రుడు దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ 3 ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసి చరిత్ర సృష్టించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో.. సూర్యుడి గుట్టు విప్పేందుకు నింగిలోకి పంపించిన ఆదిత్య ఎల్ 1 ప్రయోగాన్ని కూడా విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. 2023 సెప్టెంబర్ 2 వ తేదీన ప్రయోగించిన ఆదిత్య ఎల్ 1.. 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత శనివారం . సూర్యుడికి సమీపంలోని లాగ్రాంజ్ పాయింట్ 1 వద్దకు చేరుకుంది. 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన ఆదిత్య ఎల్ 1 ను ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ఐదేళ్ల పాటు ఈ ఆదిత్య ఎల్ 1 సేవలు అందించనుంది. సూర్యుడి గురించిన మరిన్ని విషయాలను సేకరించి భూమికి పంపించనుంది.

ఇవాళ 63 నిమిషాల 20 సెకన్లపాటు ప్రయాణించిన తర్వాత ఆదిత్య ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్‌ను భూమి చుట్టూ 235★19500 కిలోమీటర్ల దీర్ఘ వృత్తాకార కక్ష్యలోకి సాయంత్రం 4 గంటలకు విజయవంతంగా ఇస్రో శాస్త్రవేత్తలు చేర్చారు. ఇది భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్ 1 చుట్టూ ఉండే హాలో కక్ష్యలో పరిభ్రమించనుంది. అక్కడి నుంచి అది సూర్యుడిని పరిశీలించి భూమికి సమాచారాన్ని అందించనుంది. ఈ ఆదిత్య ఎల్ 1.. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో పంపిన తొలి అంతరిక్ష ఆధారిత అబ్జర్వేటరీ ప్రయోగం కావడం గమనార్హం. సెప్టెంబరు 18 వ తేదీ నుంచే సూర్యుడి శాస్త్రీయ సమాచారం సేకరించడం మొదలు పెట్టిన ఆదిత్య ఎల్ 1.. సెప్టెంబరు 19 వ తేదీ నుంచి సూర్యుడి దిశగా ప్రయాణం ప్రారంభించింది.

అయితే ఈ ఆదిత్య ఎల్-1 కక్ష్యలో తిరుగుతూ సూర్యుడి గురించిన సమాచారాన్ని సేకరించేందుకు తనతోపాటు తీసుకెళ్లిన పరికరాలను ఉపయోగించనుంది. సూర్యుడిపై ఏర్పడే సన్ స్పాట్స్, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్స్ వంటి విషయాలపై అధ్యయనం చేస్తుంది. కాగా.. ఈ ఆదిత్య ఎల్ 1 సూర్యుడిపై అడుగు పెట్టకున్నా.. సూర్యుడికి దూరంగానే ఉంటూ అక్కడ ఏర్పడే సౌర విద్యుదయస్కాంత ప్రభావాల గురించి ముందుగానే హెచ్చరిస్తుంది. దీని వల్ల అంతరిక్షంలో ఉన్న భారత శాటిలైట్లు, కమ్యూనికేషన్ వ్యవస్థకు ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవచ్చు. సౌర తుఫానులు దాటిపోయేంత వరకు మన శాటిలైట్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేఫ్టీ మోడ్‌లో ఉంచేందుకు సాయపడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపారు.ఆదిత్య ఎల్-1 సౌర తుఫానులపై నిఘా ఉంచి అంతరిక్ష రక్షకుడిగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాల్లో
# చంద్రబాబు నాయుడు పర్యటన



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు జనవరి 7న ఆదివారం ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించనున్నారు. చంద్రబాబు ఆ రెండు జిల్లాల్లో 'రా కదలిరా' సభలకు హాజరుకానున్నారు. తిరువూరులో అయ్యప్పస్వామి ఆలయం వద్ద, ఆచంటలో ఆచంట-మార్టేరు రోడ్ వద్ద ఈ సభలు జరగనున్నాయి.

**చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఇదీ**

ఉదయం 9.30: హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసం నుంచి ఎయిర్ పోర్టుకు పయనం. ఉదయం 10 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్ లో పయనం. ఉదయం 11.15కు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు చేరిక ఉదయం 11.30కు తిరువూరులో అయ్యప్పస్వామి ఆలయం వద్ద బహిరంగ సభకు హాజరు మధ్యాహ్నం 2.30: తిరువూరు సభ ముగింపు. మధ్యాహ్నం 2.45: తిరువూరు నుంచి హెలికాప్టర్ లో పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట పయనం. మధ్యాహ్నం 3.30: ఆచంట చేరిక. సాయంత్రం 4గంటలకు ఆచంట-మార్టేరు రోడ్ వద్ద బహిరంగ సభకు హాజరు సాయంత్రం 6గంటలకు ఆచంట సభ ముగింపు. సాయంత్రం 6.30కు ఆచంట-మార్టేరు రోడ్ నుంచి రాజమండ్ర ఎయిర్ పోర్టుకు పయనం. రాత్ర 8.30: రాజమండ్ర ఎయిర్ పోర్టు నుంచి పయనం.

## జనవరి 14 నుంచి భారత్
# జోడో న్యాయ్ యాత్ర



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఈనెల 14 నుంచి మార్చి 20 వరకు 66 రోజుల పాటు యాత్ర కొనసాగనుంది. ప్రజలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం దగ్గర చేసే థీమ్ తో ఈ యాత్రకు రాహుల్ చేపట్టబోతున్నారు. ఇప్పటికే చేసిన భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వచ్చింది. గతంలో కవర్ కాని ప్రాంతాల మీదుగా కొంత పాదయాత్ర, మరికొన్ని చోట్ల బస్సు యాత్ర చేపట్టబోతున్నారు. జోడోయాత్ర 2.0 కాంగ్రెస్ లో సరికొత్త జోష్ తెస్తుందా? కాంగ్రెస్ అనుకున్న లక్ష్యాలకు ఎంత చేరువయ్యే అవకాశం ఉంది? రాహుల్ గాంధీ ఇప్పటికే చేపట్టిన భారత్ జోడో యాత్ర ఫుల్ సక్సెస్ అయింది. దేశంలో ఏ రాజకీయ నాయకులూ చేపట్టని భారీ పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఇప్పుడు రెండో విడతలో భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టబోతున్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల్లో ప్రజలకు న్యాయం కావాలి అన్న థీమ్ తో రాహుల్ ఈనెల 14 నుంచి యాత్ర చేపట్టబోతున్నారు. మరోవైపు దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి కూడా మొదలైన పరిస్థితిలో చేపడుతున్న రాహుల్ యాత్ర ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించింది. ఓవైపు రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్రతో పాటే ఎన్నికల మేనిఫెస్టో ప్రిపరేషన్ ను మొదలు పెట్టింది. అలాగే సీట్ల సర్దుబాటు ప్రక్రియనూ ఆరంభించింది. ఎన్నికల వేళ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 14 నుంచి మార్చి 20 వరకు రాహుల్‌గాంధీ చేపట్టబోయే యాత్రకు భారత్ జోడో న్యాయ్ యాత్ర అని పేరు పెట్టామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్. పార్టీ నేతలందరూ ఏకగ్రీవంగా ఈ పేరును నిర్ణయించారన్నారు. మొదట అనుకున్న భారత్ న్యాయ్ యాత్ర పేరులో జోడో అన్న పదాన్ని చేర్చి మార్పు చేశారు.

# లోకేష్ పిలుపు.. వైసీపీలో కుదుపు

**● వైసీపీ నేతలు అందె వెంకట ప్రసాద్, పల్నాటి నాగేశ్వరరావుతోపాటు 100 కుటుంబాలు టిడిపిలో చేరిక ● గత కొన్నిరోజులుగా కీలక వైసీపీ నేతలంతా టిడిపిలో చేరుతుండడంతో మంగళగిరి వైసీపీ ఖాళీ ● వైసీపీ నేతల్ని పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా..కదలిరా.. అంటూ వైసీపీ నేతలంతా టిడిపిలో చేరేందుకు క్యూ కడుతున్నారు. జగన్ పని అయిపోయింది, వైసీపీ దారుణ పరాజయం ఖాయమని తేలడంతో కీలక వైసీపీ నేతలంతా టిడిపిలో చేరుతున్నారు. ముఖ్య వైసీపీ నాయకులు పార్టీని వీడటంతో మంగళగిరి వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుంది. ఉండవల్లి నివాసంలో శనివారం మంగళగిరికి చెందిన వైసీపీ నేతలైన ప్రముఖ వ్యాపారవేత్త అందె వెంకట ప్రసాద్, కాజ పిఎసిఎస్ మాజీ చైర్మన్ పల్నాటి నాగేశ్వరరావు లతోపాటు మరో 100 కుటుంబాలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. వీరందరినీ నారా లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దామని పిలువునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో అన్నివర్గాలకు సముచిత స్థానం లభిస్తుందని, ఇప్పటికే పార్టీకోసం పనిచేస్తున్న నేతలను కలుపుకొని రాబోయే రోజుల్లో టిడిపి విజయానికి కృషిచేయాలని కోరారు. అంతకు ముందు మంగళగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం జెండాలు కట్టిన కార్లు, బైకులతో ప్రదర్శనగా బయలుదేరి వచ్చారు.

తటస్థ ప్రముఖులతో భేటీ అవుతూ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. యువగళంతో సృష్టించిన ప్రభంజనంతో లోకేష్ నాయకత్వంలో పనిచేసేందుకు వివిధరంగాల ప్రముఖులు, వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజకవర్గం పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్ రావు, మంగళగిరి రూరల్ మండలం అధ్యక్షుడు తోట పార్థసారథి, మండల ఉపాధ్యక్షుడు కొమ్మా సుకుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రంగిసెట్టి నరేంద్ర ( బాబి ), కాజా గ్రామ పార్టీ అధ్యక్షుడు పళ్ళబోతుల శ్రీనివాస రావు, ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటి వెంకట్రావు, కాజా గ్రామ ప్రధాన కార్యదర్శి నంబూరు సాల్మన్ రవి, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వర రావు, గండికోట విగ్రాఘవులు, విన్నకోట శ్రీనివాస రావు, తాత కోటయ్య, తోట సాంబశివరావు, సుంకర రఘుపతి, గాదె లక్ష్మా రెడ్డి, ఉయ్యూరు సాంబి రెడ్డి, రామకృష్ణా రెడ్డి, లెనిన్ రెడ్డి, దానబోయిన రామరాజు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# వైసీపీకి గుడ్ బై చెప్పిన అంబటి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వైసీపీకి గుడ్ బై చెప్పారు. అధికార పార్టీని వీడుతున్నట్లు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. కొంత కాలం రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి త్వరలో ప్రకటన చేస్తానంటూ తన ట్వీట్ లో వెల్లడించారు. కొంతకాలంగా జగన్ పాలనపై అంబటి రాయుడు ప్రశంసలు కురిపించారు. గతేడాది డిసెంబర్ 28న ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే, రాజకీయాలకు తాత్కాలికంగా విరామం ప్రకటిస్తున్నట్లు రాయుడు తన తాజా ట్వీట్ లో పేర్కొన్నారు. పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తానని చెప్పారు.

## విద్య'లో కేరళను అధిగమించడం పట్ల గర్విస్తున్నాం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతీయస్థాయిలో విద్యా సౌలభ్యం కలిగిన రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందంటూ మీడియాలో వచ్చిన కథనం పట్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. అత్యధికులకు విద్యను అందుబాటులోకి తెచ్చిన రాష్ట్రంగా ఏపీ ఇప్పుడు కేరళను అధిగమించిందని బొత్స వెల్లడించారు. ఈ అంశంలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా నిలవడం పట్ల తమ ప్రభుత్వం గర్విస్తోందని తెలిపారు. ఈఏసీ-పీఎం (ప్రధాని ఆర్థిక సలహా మండలి) విడుదల చేసిన ప్రాథమిక అక్షరాస్యత నివేదికలో ఏపీ 38.50 శాతంతో అగ్రస్థానంలో నిలిచిందని, కేరళ 36.55తో రెండో స్థానంలో ఉందని బొత్స వివరించారు. డైనమిక్ నేత, దార్శనికుడు సీఎం జగన్ నాయకత్వంలో, ప్రభావవంతమైన పాలనలో అసాధ్యం అనుకున్నది సాధ్యం చేసి చూపామని పేర్కొన్నారు. కేవలం ఐదేళ్ల వ్యవధిలోనే ఏపీ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దామని మంత్రి బొత్స తెలిపారు.

# నారాదారి అడ్డదారి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక చంద్రబాబు అడ్డదారులు వెతుక్కుంటున్నాడని, అధికార దాహంతో కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాడని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తన మనుషులు ద్వారా చంద్రబాబు నడిపిస్తున్నాడని, అవసరమైనప్పుడల్లా పార్టీలకు ఇంధనం, ప్రత్యేక విమాన సేవలు అందిస్తున్నాడని తెలిపారు. నాడు కాంగ్రెస్ ద్వారా జగన్మోహన్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించాడని గుర్తుచేశారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు నడపాలి : దేశ నలుమూలల నుండి సంక్రాంతికి తెలుగువారు తమ సొంత గ్రామాలకు చేరుకుంటారని, ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ ఏపీకి ప్రత్యేక రైళ్లు నడపాలని కోరారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ముంబాయి వంటి మహా నగరాల నుండి స్వగ్రామాలకు చేరుకుంటారని, ప్రత్యేక రైళ్లు నడపడం ద్వారా ప్రజలు సౌకర్యం కలగడంతో పాటు రైల్వేకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుందని అన్నారు.

కమిట్ మెంట్ ఉన్న నాయకుడు జగన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కమిట్ అయ్యారంటే ఆ సంక్షేమ ఫలాలు, అభివృద్ధి ఫలాలు తప్పక అందుతాయని రాష్ట్ర ప్రజలకు తెలుసని విజయసాయి రెడ్డి అన్నారు. చేతల నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడంతో ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు.

# షర్మిల కాంగ్రెస్‌లో చేరడం వెనుక చంద్రబాబు హస్తం ఉంది



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో చేరడం ఏపీ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. షర్మిల ప్రభావం వైసీపీ మీద ఎంత వరకు ఉంటుందనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడం వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు హస్తం ఉందని చెప్పారు. ఆమె కాంగ్రెస్ లో చేరడం వల్ల వైసీపీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు. ఏపీలో కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదని... ఆ పార్టీని తాము పట్టించుకోబోమని తెలిపారు. షర్మిలకు ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు ఉందని అన్నారు.

## జగన్ ప్రతిష్ఠ దెబ్బతినేలా విమర్శలు చేస్తున్నారు

టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి ఆళ్ల నాని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు హయాంలో మొత్తం దోపిడీనే అని ఆరోపించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా... ఇచ్చిన ప్రతి హామీని జగన్ నెరవేర్చారని చెప్పారు. కానీ, జగన్ వ్యక్తిగత ప్రతిష్ఠను దిగజార్చేలా టీడీపీ, జనసేన నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జగన్ సీఎం అయిన తర్వాత చాటపర్రులో రూ. 58 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు.

# సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం జగన్ ఒక్కరే

**● డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ● వెనుకబడిన వర్గ నేతలు రాష్ట్రంలో ఏ స్థానం నుంచైనా పోటీ చేయ గల సత్తా జగన్ కల్పించారు ● చంద్రగిరిలో పుట్టి చంద్రబాబు కుప్పంలో, హైదరాబాద్‌లో పుట్టి మంగళగిరిలో లోకేశ్ ఎలా పోటీ చేస్తున్నారు : మంత్రి మేరుగ నాగార్జున ధ్వజం ● అధికారం పెద్దలకు కాదు.. పేదలదని, పాలకులు.. సేవకులని సీఎంగా జగన్ నిరూపించారు : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ● సాధారణ గృహిణినైన నన్ను గ్రేటర్ విశాఖ మేయర్‌ను చేయడమే జగన్ సాధించిన సాధికారతకు నిదర్శనం : గ్రేటర్ విశాఖ మేయర్ హరికుమారి**




విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విశాఖ ఉత్తర నియోజక వర్గంలో 41వ రోజు వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం ఉప్పెనలా తరలివచ్చారు. అడగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతూ నీరాజనం పలికారు. బస్సు యాత్రలో భాగంగా గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 26 వ వార్డులోని ఎన్ జీజీఓస్ కాలనీలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన జీవీఎంసీ స్కూల్ ను వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం మాధవధార నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీని చేపట్టారు. వేలాది బైక్ లతో సామాజిక సాధికార బస్సుయాత్ర కైలాసపురం వద్ద ఇన్ ఆర్బిట్ మాల్ స్థలంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్దకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి మేరుగ నాగార్జున, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జగ్గుపల్లి సుభద్ర, గ్రేటర్ విశాఖ మేయర్ హరి వెంకట కుమారి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు హాజరయ్యారు.

అభివృద్ధి, సంక్షేమం కోసం దేశంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం జగన్ ఒక్కరే : డిప్యూటీ సీఎం బూడి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలకు రుణాలు, రైతుల రుణాలను మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేస్తే, జగన్ ఇచ్చిన హామీ మేరకు దఫదఫాలుగా మాఫీ చేస్తున్నారన్నారు. పేదల పిల్లల ఉన్నతస్థాయిలో చదవుకోవాలని నాడు - నేడు ద్వారా అభివృద్ధి పనులు చేస్తున్నారని, అవ్వా , తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ. 3 వేలకు పెంచి అందిస్తున్న ఘనత జగన్ దేనని ఉద్ఘాటించారు. ఆరోగ్య శ్రీ కేవలం రూ. 2 లక్షల పరిమితితో ఆనాడు స్వర్గీయ వైఎస్ ప్రారంభిస్తే, సీఎం జగన్ రూ. 25 లక్షల మేరకు పెంచి ప్రతీ కుటుంబ ఆరోగ్యం పట్ల తన చిత్తశుద్ధిని చాటి సాహసోపేత నిర్ణయాలను తీసుకుంటున్నార న్నారు. జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో శాశ్వతంగా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగి సామాజిక సాధికారత ఫరిడవిల్లుతుందన్నారు. విశాఖ నార్త్ లో వైసీపీ అభ్యర్థి కే కే రాజును వచ్చే ఎన్నికల్లో గెలిపించడంతో ద్వారా జగన్ ను సీఎంగా చేసుకోవాలని ముత్యాల నాయుడు పిలువునిచ్చారు.

మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలోనూ సామాజిక సాధికారత సాధ్యం కాకపోగా, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జగన్ పాలనలో సామాజిక సాధికార విప్లవం సాధ్యమైందన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో అసమానతలు, అవినీతి, అశ్రీత పక్షపాతంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అవమానించి రాజ్యాంగ బద్ధ హక్కులను కాలరాసారని మండిపడ్డారు. పేదల కడుపులో ఆకలి తీర్చడానికి, చిరునవ్వు కోసం లక్షల కోట్ల రూపాయల వెచ్చిస్తున్న ముఖమంత్రి జగన్ అని ప్రశంసించారు. 30 లక్షల ఇళ్ల పట్టాలు పేదలకు సీఎం జగన్ ఇస్తే, రాజధాని ప్రాంతంలో వెనుకబడి వర్గాలకు ఇళ్లు కేటాయించాలని సీఎం జగన్ తలపిస్తే కోర్టులకెళ్లి అడ్డుకున్న చంద్రబాబు రాష్ట్ర రాజకీయాలకు అవసరమా, అతని అంతు చూడాల్సిన బాధ్యత మనపై ఉందని పిలువునిచ్చారు. చంద్రబాబు పాలనలో 12.5 శాతం పేదరికం రాష్ట్రంలో ఉంటే, జగన్ హయాంలో 6 శాతానికి తగ్గిందని దీనికి వైసీపీ ప్రభుత్వ పాలన కాదా అని ప్రశ్నించారు. చంద్రగిరిలో వుట్టి కుప్పంలో పోటీ చేసే చంద్రబాబు, హైదరాబాద్ లో వుట్టిన లోకేశ్ మంగళగిరిలో పోటీ చేస్తున్న బ్రతుకు టీడీపీదైతే, జగన్ వచ్చే ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల నేతల సీట్లు మార్చుతున్నారని విమర్శిస్తుండటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో అణగారిన వర్గాల నేతలు ఎక్కడ పోటీ చేసినా సరే గెలవ గల సత్తాను సీఎం జగన్ ఇచ్చారని మేరుగ నాగార్జున పేర్కొన్నారు. పాదయాత్ర పేరుతో సగం దూరం నడిచి పారిపోయిన లోకేశ్, ప్రజల కష్టాలు తీర్చుతానని చెప్పకుండా ఎర్ర బుక్ పేరుతో వైసీపీ నేతలకు బెదిరింపులు చేయడం సిగ్గు చేటని విమర్శించారు.

ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు చేయూతనివ్వాలని సంకల్పించారని, రెండు లక్షల నలభై ఆరు వేల కోట్ల ఖర్చు చేసిన ముఖ్యమంత్రి జగన్ తప్పితే మరెవరూ లేరని వ్యాఖ్యానించారు. 133 కులాలు ఉంటే వాటిని క్రోడీకరించి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సంక్షేమం అందిస్తున్నారన్నారు. వెనుకబడివ వర్గాలకు సమాజంలో గౌరవం కల్పించాలని జగన్ పరితపించారన్నారు. అధికారం పెద్దలదు కాదని, పేదలదని జగన్ నిరూపించారని, జగన్ పాలనలో పాలకులు ప్రజలకు సేవకులు మాత్రమేనని వివరించారు.

గ్రేటర్ విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు పాలన చేసినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఓటు బ్యాంక్ లుగా మాత్రమే పరిగణించారని, సీఎం జగన్ సముచిత స్థానం కల్పించి కేబినెట్ లో చోటుతో పాటుగా ఉప ముఖ్యమంత్రి పదవులు, కార్పొరేషన్ చైర్మన్ ల పదవులు కట్టెబెట్టి ఆత్మగౌరవం పెంచారని కొనియాడారు. వెనుకబడిన వర్గానికి చెందిన గృహిణిని అయిన తనను విశాఖ వంటి మహా నగారానికి మేయర్ ను చేసారంటే సీఎం జగన్ ఏ స్థాయిలో సామాజిక విప్లవం తీసుకువచ్చారో అర్థం చేసుకోవచ్చునన్నారు. నాడు - నేడుతో విద్యా రంగంలోనూ, ఆరోగ్య శ్రీ,, జగనన్న సురక్ష వంటి పథకాలతో ఆరోగ్య రంగంలోనూ పెద్ద ఎత్తున మార్పులు తీసుకువచ్చి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిపారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి గెలిపించాలని హరి కుమారి కోరారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కే కే రాజు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిక్షణం ప్రజాహితం కోసం పరితపిస్తుండటాన్ని చంద్రబాబు, ఆయన తోక పార్టీల అధ్యక్షులు ఓర్వలేక కోర్టుల కేసుల పేరుతో అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు సీఎం జగన్ చేసిన సామాజిక సాధికారతను చెప్పేందుకు బస్సు యాత్ర ద్వారా అన్ని వర్గాల నేతలు ప్రతిపక్షాలకు ధీటుగా వివరిస్తున్నారన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
7 జనవరి 2024



# కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?

బి ఆర్ ఎస్‌కు చెంపపెట్టు లాగా కరెంటు కావాలి. కాంగ్రెస్ కావాలి. అని ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వాలు భవిష్యత్తు అవసరాలను దృూఎష్టిలో పెట్టుకొని విద్యుత్తు ప్లాంట్లను నిర్మాణం చేయడంతో అవి ప్రొడక్షన్ లోకి వచ్చి గత పది సంవత్సరాలుగా తెలంగాణలో కరెంటు కోతలు లేవని, అది తమ గొప్పతనమే అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టును అవుట్ డెడ్ టెక్నాలజీతో నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం భారంగా మార్చిందని అన్నారు. దామరచర్లలో నిర్మాణం చేస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పటికీ ప్రారంభం కాలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన రెండు ప్రాజెక్టులు ప్రారంభం కాకుండా కరెంటును అప్పటి పాలకులు ఎక్కడి నుంచి తెచ్చి ఇచ్చారని ప్రశ్నించారు. కరెంటు పై మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారం గత ప్రభుత్వం మోపినప్పటికీ ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మనది. ప్రజలందరిది. ఈ ప్రభుత్వంలో మనందరం వాటాదారులం. రెవెన్యూ పై వచ్చే ప్రతి పైసా పెట్టుబడి పెడతాం. ఆదాయం సృూష్టిస్తాం. వచ్చిన లాభాలు అందరికీ పంచడమే ఇందిరమ్మ రాజ్యం. ప్రజాపాలన లక్ష్యమని వివరించారు. ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రగతిశీల ప్రజాస్వామిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తామన్నారు. మానవ వనరుల పై పెట్టుబడి పెట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతి మండల కేంద్రంలో భూములను ఎంపిక చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఇంటర్నేషనల్ స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం తో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రపంచీకరణలో పెరిగిన పోటీ తత్వానికి అనుగుణంగా తెలంగాణ బిడ్డలు కూడా ఈ పోటీలో నిలబడే విధంగా తీర్చిదిద్దే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

## పారిశ్రామిక పరవళ్ళు

# పారదర్శకతకు పెద్దపీట



**● దార్శనికతకు ప్రాధాన్యత ● అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్- 2050 ● మాది ఫ్రెండ్లీ పారిశ్రామిక విధానం ● హైదరాబాద్ తరహా రాష్ట్రమంతటా అభివృద్ధి ● కొత్తగా ఫార్మా విలేజీలు ● అన్ని రంగాల పరిశ్రమలకు ప్రోత్సహం ● సీఐఐ ప్రతినిధులతో సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే భవిష్యత్తు లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం సెక్రెటేరియట్‌లో భారత పారిశ్రామిక సమాఖ్య (సీఐఐ) ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృూఎద్ధికి అనుసరించిన ఫార్ములా ఒక తీరుగా ఉంటే, 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృూఎద్ధి దశకు(నెక్స్ట లెవల్ డెవలప్ మెంట్) చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండీ పాలసీని అనుసరిస్తుందన్నారు సీఎం. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని, అంతకంతకు విలువ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహా లోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలనేది తమ లక్ష్యమని అన్నారు. నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి ఫలాలు, పెట్టుబడులతోనే గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల సౌభా గ్యం, సంక్షేమం కూడా ముడిపడి ఉంటుందని అన్నారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సా హికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ పాలసీలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు తెలి పారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ క్లస్టర్‌గా, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను డెవలప్ చేస్తామన్నారు. ఓఆర్ఆర్ పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని.. వీటికి అందుబాటులో ఉండేలా దాదావు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్, హాస్పిటల్స్, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని డెవలప్ చేసే ప్రణాళికలను తమ ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా, హెల్త్ తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అక్కడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని అన్నారు. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్ లో అపారమైన అవకాశాలున్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృూఎష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తామని, సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఎన్నికలు, రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధి తమ లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల వృూఎద్ధికి సహకరించదని, అపోహలు అవసరం లేదని, ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. 24 గంటల పాటు తాను ఆఫీసు లేదా క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారు. తమతోనూ, ప్రభుత్వ ప్రతినిధులు అయిన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, గత ప్రభుత్వం తరహాలో వీరిని తాము భారంగా భావించటం లేదని అన్నారు. వీరందరినీ పరిశ్రమల అభివృద్ధిలో పాలుపంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీల్లో డిగ్రీలు పొందిన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని, పోటీ ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునే సామర్థ్యం వాళ్ల సొంతమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఐటి ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, సిఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు సి. శేఖర్ రెడ్డి, అనిల్ కుమార్, డాక్టర్ మోహన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీమతి సుచిత్రా కె ఎల్లా, వనిత దాట్ల, రాజు, సంజయ్ సింగ్, ప్రదీప్ ధోబాలే, శక్తి సాగర్, వై హరీష్ చంద్ర ప్రసాద్, గౌతమ్ రెడ్డి, వంశీకృూఎష్ణ గద్దం, శివప్రసాద్ రెడ్డి రాచమల్లు, రామ్, చక్రవర్తి, ఫైక్ షామి ఉద్దీన్, వెంకటగిరి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌తో సీఎం రేవంత్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. శనివారం రాజ్ భవన్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మాజీ రాష్ట్రపతికి పుష్ప గుచ్ఛం ఇచ్చి.. వీణను బహూకరించారు. వీరిద్దరు కాసేపు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. కాగా, జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వచ్చిన రామ్‌నాథ్ కోవింద్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు.

## ఫార్ములా -ఈ రేసు రద్దు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్‌లో జరగాల్సిన ఫార్ములా-ఈ కార్ల రేస్ రద్దైంది. ఫిబ్రవరి 10న ఈ రేసింగ్ జరగాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఎఫ్ఐఏ ప్రకటించింది. అలాగే గత ప్రభుత్వం అక్టోబర్ 23న రేస్ నిర్వహణకు ఒప్పందం చేసుకుందని తెలిపింది. కానీ ఆ ఒప్పందాన్ని మున్సిపల్ శాఖ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుందని పేర్కొంది. కానీ తమకు ఎలాంటి



సమాచారం ఇవ్వకుండా ఒప్పందాన్ని ఉల్లంఘించిన మున్సిపల్ శాఖపై చట్టపరమైన చర్యల కోసం నోటీసులు జారీ చేయనున్నట్లు ఎఫ్ఐఏ వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో జరిగే ఈ-రేస్ జనవరి 13 నుంచి ప్రారంభం కానుండగా, ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరగాల్సి ఉంది. ఇందుకోసం గతేడాది ఇండియన్ రేస్ కోసం ఎన్టీఆర్ గార్డెన్ చుట్టూ 2.75 కిలోమీటర్ల మేర స్ట్రీట్ సర్క్యూట్‌ను సిద్ధం చేశారు. ప్రమోటర్ సంస్థతోపాటు హెచ్ఎండీఏ నిర్వహణ, ఏర్పాట్లను పర్యవేక్షించింది. గతేడాది జరిగిన ఫార్ముల్లా రేస్ వల్ల, హైదరాబాద్ ఇమేజ్ పెరగడంతోపాటు సుమారు రూ.700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణహితమైన ఈ-వెహికిల్స్ ప్రోత్సహించాలనే లక్ష్యంతో, అంతర్జాతీయ స్థాయిలో ఫార్మూలా రేసును హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం పట్ల ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్స్ తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తూ, ఈ సీజన్ రేసును రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. రేసు రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయమని ఆయన విమర్శించారు. హైదరాబాద్ ఈ-ప్రిక్స్ వంటి ఈవెంట్ లు హైదరాబాద్ తో పాటు దేశం బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతాయని.. ఇండియాకు ఈ-ప్రిక్స్ ని తీసుకురావడానికి తాము ఎంతో కృూఎషి చేశామని, చాలా సమయాన్ని వెచ్చించామని తెలిపారు. హైదరాబాద్ ను పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృూఎషి చేసిందని చెప్పారు. ఎలెక్ట్రిక్ వెహికల్స్ ఉత్పత్తిదారులు, స్టార్టప్ లు హైదరాబాద్ ను పెట్టుబడులకు అనువైన ప్రదేశంగా గుర్తించాయని తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల కోసం కమలం కసరత్తు

**● నేడు, రేపు, బీజేపీ కీలక సమావేశాలు**
**● అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై చర్చించే అవకాశం**
**● ఇటీవలే లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం బీజేపీ కసరత్తు ముమ్మరం చేసింది. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర పదాధికారుల బాధ్యతలను పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నాయకులకు అప్పగించాలని భావిస్తోంది. పటిష్టమైన జట్టుతో ఎన్నికల్లో సత్తాచాటేందుకు సంసిద్ధమవుతోంది. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. కాగా నేడు, రేపు హైదరాబాద్ వేదికగా కాషాయ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశాలను నిర్వహిస్తోంది. జాతీయ నేతలు సునీల్ బన్సల్, తరుణ్ చుగ్, అర్వింద్ మీనన్ హాజరయ్యే సమావేశాల్లో లోక్‌సభ ఎన్నికల కమిటీలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై చర్చించనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. లోకసభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు కమలం పార్టీ సమాయత్తమవుతోంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన బీజేపీ అదే జోరును పార్లమెంట్ ఎన్నికల్లో కనబర్చేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ మండల అధ్యక్షుల నుంచి జాతీయ స్థాయి నేతల వరకు విస్తృూఎతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. శాసనసభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాలేదని వర్గవిభేదాల వల్లే నష్టపోయామని పార్టీ శ్రేణులకు చురకలు అంటించారు. లోక్సభ ఎన్నికలపై బీజేపీ ఫోకస్ - వెన్నుపోటుదారులకు చెక్ పెట్టాలని నిర్ణయం లోక్ సభ ఎన్నికల్లో పార్టీ నేతలు వర్గవిభేదాలు పక్కనపెట్టి పార్టీ అత్యధిక సీట్లు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా 4 వందల ఎంపీ సీట్లే లక్ష్యంగా బీజేపీ జాతీయ నాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి అత్యధిక సీట్లే లక్ష్యంగా రాష్ట్ర పార్టీలను సమాయత్తం చేస్తోంది. తెలంగాణ నుంచి అత్యధిక సీట్లు కైవసం చేసుకోవాలని భావిస్తోంది. రాష్ట్రంలోని 17 సీట్లలో ఖచ్చితంగా పది సీట్లు, 35 శాతం ఓటు బ్యాంకును సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రాష్ట్ర పార్టీకి ఈ లక్ష్యాన్ని నిర్దేశించారు. దీంతో రాష్ట్రం నాయకత్వం అత్యధిక సీట్లే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తోంది. ఇప్పటికే సగం ఎంపీ సీట్లకు ఖరారైనట్లు స్వయంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సిట్టింగ్ ఎంపీలతో పాటు మరో ఐదు స్థానాలకు అభ్యర్థులు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇంకా ఎనిమిది స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీలో ఎంపీగా పోటీ చేసేందుకు పెద్ద సంఖ్యలో ఆశావహులు ముందుకు వస్తున్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన నేతలు సైతం ఎం పీగా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. అధిష్టానం టికెట్ ఖరారు చేయనప్పటికీ తమకే వస్తోందన్న ధీమాతో గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం బీజేపీ రేవు, ఎల్లుండి రాష్ట్ర స్థాయి సమావేశాలను రెండు రోజుల పాటు నిర్వహింస్తోంది.ఆ పది లోక్సభ స్థానాలపైనే బీజేపీ స్పెషల్ ఫోకస్బీజేపీ రాష్ట్ర స్థాయి సమావేశాలు : ఈ సమావేశాలకు జాతీయ నేతలు సునీల్ బన్సల్, తరుణ్ చుగ్, అర్వింద్ మీనన్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. హైదరాబాద్ వేదికగా నిర్వహించే ఈ సమావేశాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, కమిటీల ఏర్పాటుపై చర్చించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి గ్రామంలో కార్నర్ మీటింగ్‌లను నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీధి సమావేశాల ద్వారా ప్రజలను సమీకరించి పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నరేంద్ర మోదీ సాహాసోపేతమైన నిర్ణయాలు ప్రజల ముందు ఉంచుతూ ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.నలుగురు సిట్టింగ్ ఎంపీలకు అవకాశం : తెలంగాణకు కేటాయించిన నిధులు, గత బీఆర్ఎస్ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం ఆరు గ్యాంరటీల అమలులో జాప్యం వంటి అంశాలపై ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఇందు కోసం కమిటీలతో పాటు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక్కో పార్లమెంట్ స్థానం నుంచి మూడు పేర్లను ఖరారు చేసి జాతీయ నాయకత్వానికి రాష్ట్ర పార్టీ పంపించనుంది. ప్రస్తుతం ఉన్న నలుగురు సిట్టింగ్ ఎంపీలకు మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు జాతీయ నాయకత్వం తెలిపింది. మిగతా స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడింది. మల్కాజ్‌గిరి, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఎక్కువ పోటీ నెలకొంది.

**● ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం**
**● రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం**
**● ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**
**● ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలని ఆదేశాలు.**
**● బనిగండ్లపాడు ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.**

# ప్రతిపక్షాల కలలు నిజం కానివ్వం..

సూర్య బ్యూరో/ఎర్రుపాలెం మేజర్ న్యూస్ :- కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాకుంటే బాగుండని ప్రతిపక్షాలు కోరుకుంటున్న కలలను నిజం కానివ్వం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన అధిగమించి ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ లను పరిశీలించి దరఖాస్తుదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా నిండలేదు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఫెయిల్ అయ్యారని విమర్శిస్తున్నారు. ప్రజల చేత వాతలు పెట్టుకొని అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకుల మాటలు

అధికారాన్ని వదిలిపెట్టకుండా ఉండలేక పోతున్నట్టు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చెప్పింది చేస్తుందని, గతంలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేశామని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించామన్నారు.

పది సంవత్సరాలు పాలన చేసిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని చెప్పి ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పినట్టుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఈ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సాయం చేస్తుందని వెల్లడించారు.

రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, భవిష్యత్తు తరాలను తాకట్టుపెట్టి ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి గత ప్రభుత్వ ఈ రాష్ట్రాన్ని నెట్టివేసిందని ధ్వజమెత్తారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బతుకులు మారుతాయని ప్రజలు కలలు కన్నారని,. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతుకొచ్చని, ఇండ్లు, ఇంటి స్థలాలు వస్తాయని ప్రజలు కన్న కలలను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కల్లలుగా మార్చిందని మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేశామని చెప్పారు. ఈ సంవత్సరవు చివరి త్రైమాసిక నిధులను కూడా ఎన్నికలకు ముందే డ్రా చేసి గత బిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేశారని మండిపడ్డారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిన, రాష్ట్ర ఖజానాను ఊడ్చి వేసిన, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని అధిగమించి ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఒకటో తారీకు నాడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అసమర్ధత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న అధిగమించి సంపద సృూఎష్టిస్తామని, సృూఎష్టించిన సంపదను ప్రజలకు పంచుతామని ఇదే కాంగ్రెస్ మాట, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆచరణ అని వివరించారు. ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28 రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం సంపద సృూష్టిస్తాం సృూఎష్టించిన సంపద



ప్రజలకు పంచుతాం. ఇందిరమ్మ రాజ్యంలో సృూఎష్టించిన సంపద దోపిడీ కాకుండా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాటలను విశ్వసించి ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగునంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి, అసెంబ్లీలో శాసనసభ్యులు ప్రమాణం స్వీకారం చేసిన గంటలోపే అదే ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి తెలంగాణ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామని వెల్లడించారు.

ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ యువత కన్నటువంటి కలలను ఆశలను నిజం చేయడానికి స్కిల్ డెవలప్మెంట్ విద్యా వ్యవస్థను అభివృూఎద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

వేగవంతమైన నేటి ఆధునిక డిజిటల్ జీవనశైలిలో సమయం సన్నపూసైంది. మానవాళి ఉరుకులు పరుగుల దినచర్యతో సతమతం అవుతున్నారు. మన వ్యక్తిగత ఆలోచనలకు మనకే సమయం లేకుండా పోయింది. జనసంద్రంలో సంచరిస్తున్నా ఒంటరి వాడిననే భావన మణికిస్తున్నది. అనైతికత గరళ ఉచ్చులో తెలియకుండానే పడిపోతున్నాం. ఒంటరితనం అనే భావన ప్రాణాంతకంగా మారుతోంది. మన చుట్టు జనులున్నా ఏకాకిగా ఉన్నామనే మానసిక భావన మనల్ని కుదుపేస్తున్నది. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఏ దశలోనైనా జీవితంలో ఒంటరితనం ఎదురు కావచ్చనే అస్పష్టత వెంటాడుతోంది. ఒంటరితనమనే భావన దీర్ఘకాలం కొనసాగితే తీవ్రమైన శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పలు దేశాల్లో కోవిడ్ కారణ మరణాలను మించిన ఆత్మహత్యలు జరుగుతున్నాయిని తెలుస్తున్నది. 2017లోని వివరాల ప్రకారం బ్రిటన్‌లో 90 లక్షల మంది ప్రజలు ఒంటరితనం ఉచ్చులో పడిన వారేనని తేలింది. ఆత్మహత్యల ప్రధాన కారణాల లో ఒంటరిగా ఉన్నామనే భావనే ముఖ్యమైనదని గమనించిన యూకె ప్రభుత్వం 2018లోనే 'ఒంటరితనం మంత్రిత్వశాఖ (మినిస్టర్ ఆఫ్ లోన్లీనెస్)'ను కూడా ఏర్పాటు చేసింది. జపాన్‌లో గత 11 సంవత్సరాల గణాంకాలతో పోల్చితే కరో నా కాలంలో ఒంటరితనం వల్ల మరణించిన వారు ఎక్కువని నిర్ధారణ అయినది. ఇటీవల జపాన్‌లో నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం అక్టోబర్ 2020 మాసంలో కరోనాతో 1,765 మంది జపనీయులు మరణించగా, ఆత్మహత్యలతో 2,153 మంది ప్రాణాలు కోల్పోయారని బయట పడింది. ఈ పరిస్థితులను గమనించిన జపాన్ ప్రభుత్వం

## ఒంటరితనమనే రుగ్మతను ఓడిద్దాం...!

కూడా ఇటీవల 'ఒంటరితనం మంత్రిత్వశాఖ'ను ఏర్పాటు చేసి ఒంటరితనాన్ని ఛేదించి, ఆత్మహత్యలను నిలువరించే ప్రయత్నాలు మ్నెదలు పెట్టింది. ఇదే ఆలోచనలో ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా 'మినిస్ట్రీ ఆఫ్ లోన్లీనెస్' శాఖను ఏర్పాటు చేయాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది.

వయోవృద్ధుల్లో ఒంటరితనం అనే భావన అధికంగా ప్రకటితం అవుతున్నది. 8 మిలియన్లకు పైగా వృద్ధులను ఒంటరితనం అనే రుగ్మత ప్రభావితం చేస్తున్న ది. ఉమ్మడి కుటుంబాలు తొలగి చిన్న న్యూక్లియర్ కుటుంబాలు వెలుస్తున్నాయి. పిల్లలు చదువులతో పాటు ఇంటర్నెట్‌లో సమయం వెచ్చించగా, పెద్దలు ఉద్యోగ ఉపాధుల ప్రవాహంలో గడుపుతున్నారు. ఇంట్లో ఉన్న వృద్ధులతో ప్రేమను పంచుకునే కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు కరువైనారు. దీనికి తోడుగా అనారోగ్య సమస్యలు ఒంటరి భావనను పెంచుతాయి. వృద్ధుల్లో జీవిత భాగ స్వామిని కోల్పోయిన వారిలో ఒంటరితనం మరింత దుర్భరంగా ఉన్నది. చుట్టూ జనం ఉన్నప్పటికీ ఒంటరినే అనే భావన మనసులో మెదిలిన క్షణం నుంచే ఆరోగ్యానికి హాని మ్నెదలవుతుంది. అర్హతకు మించిన వసతులు, వస్తువులను ఆశించినపుడు ఒంటరి భావన కలుగుతుంది. ఒంటరితనాన్ని ఆశ్రయిస్తే మర ణానికి చేరువ అయినట్లే అని నమ్మాలి. ఒంటరితనం అనేది మనకు మనమే వేసుకునే శిక్ష మాత్రమే. దీనిలోంచి బయట పడటానికి ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఆశావహ జీవన విధానం ఉపకరిస్తాయని తెలుసుకుందాం. కరోనా వ్యాప్తి అనంతరం ఒంటరితనం పెరిగిందని, దానిని జయించడానికి డబ్బు అవసరం లేదని తెలుసుకుందాం. మానవ సంబంధాలు పలుచబడటంతో అనేక మానసిక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలుస్తున్నది. ఒంటరితనం ఫలితంగా అనవసర ఆందోళన, ఒత్తిడి, చిరాకు, కోపం, నిరాశ, నిస్సహాయత, శత్రుత్వ ధోరణి పెరుగుతాయి. ఆత్మన్యూనత, తీవ్ర భయాందోళనలు, శబ్దాల పట్ల సున్నితత్వం, ప్రేరణ లోపించడం, ఇంద్రియ నిగ్రహం కోల్పోవడం జరుగుతుం ది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, శ్రద్ధ సన్నగిల్లుతాయి. మతి స్థిమితం కోల్పోవడం, హింస ప్రకోపాలు, సామాజిక ఉపసంహరణ, మరణ భయం, ఆత్మహత్యలు లేదా స్వీయ హాని లాంటి దుష్ఫలితాలు ఒంటరితనం వల్ల బయట పడతాయి. ఒంటరి భావన డిప్రెషన్‌కు దారి తీస్తుంది. సహవాసం లేనప్పుడు మానసిక ఆరోగ్య తీవ్రంగా దెబ్బతింటుంది.

ఒంటరితనం తీవ్రరూపం దాల్చినపుడు శారీరక ఆరోగ్యం కూడా ప్రభావితం అవుతుందని రుజువు అయ్యింది. కంటి చూపు మందగించడం, తీవ్ర తలనొప్పి, అజీర్ణం, అధిక చెమట, అలసట, బద్ధకం, మైకం కమ్మడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. గుండె దడ, జన్యుపరమైన సమస్యలు, వెలుతురు పట్ల సున్నితత్వం, ఆకలి కోల్పోవడం, బరువు తగ్గడం జరుగుతుంది. కండరాలు, కీళ్ళ నొప్పులు జనిస్తాయి. చేతులు వణకడం, నిద్ర లేమి లాంటి ప్రతికూలతలు కనబడతాయి. శారీరక శ్రమ లోపించినపుడు బిపి, షుగర్, గుండె సంబంధ జబ్బులు ఒంటరితనంతో తీవ్రరూపం దాల్చుతాయి. అలవాట్లు మారడం, వ్యాధినిరోధఅకశక్తి తగ్గడం, సమయపాలన పాటించక పోవడం వంటివి ఒంటరితనం ఫలితంగా బయట పడతాయి.

నా జీవితం నా కోసమే అని, ఇతరుల కోసం కానే కాదనే భావన ఆనందమయ క్షణాలను అందిస్తుంది. ఒంటరితనాన్ని దూరం చేసుకోవడానికి ఇష్టమైన సంగీతం వినడం, ధ్యానం చేయడం, బంధుమిత్రులతో మాట్లాడడం, సామాజిక మాద్యమాలకు దూరంగా ఉండడం మంచి ఫలితాలను ఇస్తుంది. ఇష్టమైన పనులకు అధిక సమయాన్ని వెచ్చిస్తూ, పెంపుడు జంతువులతో గడపడం లాంటి అలవాట్లు చేసుకోవాలి. అభిరుచులను మెరుగు పరుచుకోవడం, సృజనాత్మకతకు సమయాన్ని వెచ్చించడం సూచించబడింది. ఆద్యాత్మిక చింతన మనసుకు ఊరటను ఇస్తుంది. మానవ సంబంధాలను స్వచ్ఛందంగా పెంచుకోవడం, ఫోన్‌లో సరదాగా మాట్లాడడంతో పాటు మంచి చెడులను పంచుకోవడం లాంటివి మంచి మేలు చేస్తాయి. మనతో మనం పాజిటివ్‌గా ముచ్చటించడం, జీవితంలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించడం అలవర్చుకోవాలి. ఎల్లవేళల ఉల్లాసంగా ఉండడం, ప్రతికూతలను తేలికగా తీసుకోవడం, నవ్య అభిరుచులను ప్రోత్సహించడం, విజయవంతమైన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవడం లాంటివి ఒంటరితనపు దుష్ప్రభాలను తగ్గిస్తాయి. ఆన్‌లైన్ చర్చల్లో పాల్గొనడం, అవసరమని భావించినపుడు మానసిక వైద్యుడి సలహాలు తీసుకోవడం, సన్నిహితులతో అన్ని విషయాలను పంచుకోవడం అలవాటు చేసుకోవాలి. సన్నిహితులు, సమవయస్కులతో సమయాన్ని గడపడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇష్టమైన అభిరుచులు/పనులు చేయడానికి ఒంటరితనాన్ని కోరుకోవడాన్ని ఏకాంతంగా వర్ణించవచ్చు. ఏకాంత సాధనతో అద్భుతాలు చేసిన వారు కూడా మన ముందు ఉన్నారు.

ఆధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో ప్రతి రోజు కొన్ని నిమిషాలు ఏకాంతంగా ఉంటూ, మన గురించి మనమే అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం. మన ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరితో, ముఖ్యంగా వృద్ధులతో మనస్ఫూర్తిగా మాట్లాడుదాం, వారి అభిప్రాయాలను గౌరవిద్దాం. అతి తేలికగా తీసుకునే ఒంటరితనం చాలా ప్రమాదకరమైనది మాత్రమే కాదు, ప్రాణాంతకం కూడా అని తెలుసుకొని జాగ్రత్త పడదాం, ఒంటరితనాన్ని ఓడిద్దాం.

# వైసిపిలో పీక్స్‌కు చేరిన అసంతృప్త జ్వాలలు

బి.వి. రమణ
94407 40015

■ అభ్యర్థులను ఖరారు కసరత్తులో అన్ని పార్టీలు ■ అ ప్రధాన పార్టీల్లో టికెట్ల గోలతో అందరిలో ఉత్కంఠ
■ అధికార పార్టీ లో ఏం జరుగుతోందో నన్న ఆందోళన ■ ప్రస్తుతం మూడో లిస్ట్ కోసం నరాలు తెగే ఉత్కంఠ
■ తాడేపల్లి నుంచి ఫోన్ అంటేనే భయపడిపోతున్న ఎమ్మెల్యేలు

ఏపీలోని ప్రధాన పార్టీల్లో టికెట్ల గోల ఇలా పీక్స్‌కు చేరింది. అధికార వైసీపీ, విపక్ష టీడీపీ రెండూ కూడా అభ్యర్థులను ఖరారు చేసేందుకు సర్వేలపైనే ఆధారపడ్డాయి. వైసీపీలో మార్పులు, చేర్పులు కలకలం రేపుతున్నాయి. మొదటి విడతలో 11 మందిని, రెండో విడతలో 27మందిని.. మొత్తంగా 38మందిని మార్చింది. త్వరలోనే మూడో జాబితా కూడా విడుదల కానున్న నేపథ్యంలో ఎమ్మెల్యేల్లో ఆందోళన నెలకొంది. మూడో విడత ఇంచార్జ్ ల తుది జాబితాలో పది నుంచి 15 మందిని మార్చే ఛాన్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇంచార్జ్‌ల మార్పుతో రెండు లిస్ట్‌లను ప్రకటించిన అధికార వైసీపీలో అసంతృప్త జ్వాలలు పీక్స్‌కు చేరాయి. అనేక మంది నేతలు జెండా ఎత్తేసి టీడీపీ పంచన చేరిపోయారు. మరికొందరు చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం మూడో లిస్ట్ కోసం నరాలు తెగే ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు నేతలు. ఇప్పటికే టికెట్ లేకపోవడంతో పోటీలో ఉండబోనని తేల్చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మరోసారి ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్లారు. మంత్రి గుమ్మనూరు జయరాం..నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి క్యాంప్ ఆఫీసు దగ్గర కనిపించారు. ఇలా వరుసగా తాడేపల్లికి క్యూ కడుతున్నవారు పెరుగుతున్నారు. టికెట్లు రానివారు పార్టీని వీడుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసీపీలో చర్చనీయాంశంగా మారారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిని కలుస్తామంటే బిజీ అన్నారని.. ఉదయం నుంచి పడిగాపులు కాశామని కానీ టైం ఇవ్వలేదని.. ఇంతకంటే పెద్ద అవమానం లేదని, నమ్మినందుకు గొంతు కోయడం ఒకటే మిగిలిందని.. మా జీవితాలు సర్వనాశనం అయిపోయాయి..

ఇప్పటికైనా సొంత నిర్ణయాలు తీసుకుని, స్వతంత్రంగా బతకాలనుకుంటున్నామని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాను కల్యాణ దుర్గం నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని.. తన భార్య, కొడుకు కూడా వేర్వేరు చోట్ల నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అంతేకాదు ఎక్కడినుంచైనా అవకాశం వస్తే అందిపుచ్చుకుని ముందుకు వెడతామని తెలిపారు.

వైసీపీలో మరో వికెట్ పడబోతోంది. పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి పార్టీని వీడబోతున్నారు. హైదరాబాద్‌లో చంద్రబాబును కలిసిన పార్థసారథి.. టీడీపీలో చేరే అంశంపై చర్చించారు. ఇటీవల జగన్‌పై పార్థసారథి విమర్శలు చేయడంతో.. పార్టీ అధిష్టానం వివరణ కోరింది. మారిన పరిణామాలతో చంద్రబాబును కలిసిన పార్థసారథి.. టీడీపీలో చేరేందుకు లైన్ క్లియర్ చేసుకున్నారు.



గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కూడా అసంతృప్తిలో ఉన్నారు. గిద్దలూరులో ఇన్ ఛార్జిని మార్చడంతో అసహనం వ్యక్తం చేశారు దీంతో ముఖ్యమంత్రి జగన్ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సారి టికెట్ లేదని చెప్పడంతో.. పోటీకి దిగనని, సీఎం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. మరోవైపు వెల్లంపల్లి శ్రీనివాస్ ను విజయవాడ సెంట్రల్ కు మార్చారు. నియోజకవర్గం మారడం అంటే బాధగానే ఉంటుందని కానీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు. విజయవాడలో వెల్లంపల్లి వర్గం, మల్లాది వర్గం అన ఉండవని జగన్ వర్గం ఒక్కటే ఉంటుందన్నారు.

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, బి. గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబుకు కూడా టికెట్లు లేవని చెప్పారు. దీంతో వారు పార్టీ కార్యక్రమాలకు దూరం అయ్యారు. పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్రప్రసాద్ కూడా ఇతర పార్టీల నుంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారట. దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ కు కూడా అధిష్టానం టిక్కట్ లేదని తేల్చి చెప్పేసింది. ప్రతిగా మూడు ఆఫర్స్ ఇచ్చిందట. కానీ ఆయన రాజీనామా బాటలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇప్పించాలని ప్రభుత్వ సలహాదారులకు తాకిడి పెరుగుతోందట.

దీంతో వైసీపీలో టికెట్ల వివాదం కొంత తీవ్రంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. పలు జిల్లాల్లో టికెట్లు రాని నేతలు పార్టీని వీడుతున్నారు. ఉత్తరాంధ్రలో వంశీకృష్ణ, సుధాకర్, దాడి వీరభద్రరావు, సి రామచంద్రయ్య'కాపు రామచంద్రారెడ్డిలు పార్టీని వీడారు. కృష్ణా జిల్లాలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందట.

ప్రకాశం జిల్లా వైసీపీలో మాగుంట, మహీధర్ రెడ్డికి ప్రతిపక్షాలపై దూకుడుగా వ్యవహరించాలని జగన్ షరతులు విధించారట. మరో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ముఖ్యమంత్రి జగన్ పై ఫైర్ అయ్యారు. తనకు టికెట్ లేదని, తాను గెలవనని ఎలా నిర్ణయిస్తారంటూ ప్రశ్నించారు. ఆ తరువాత తాను జగన్ వెంటే ఉంటానని, జగన్ వల్లే తానీస్థాయికి వచ్చానని.. కుటుంబంలో తండ్రిమీద కొడుకు ఎలా మాట్లాడతాడో తానలా మాట్లాడనని మాట మార్చారు.

రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పార్టీని వీడి అవకాశం ఉందని తెలుస్తోంది. వేమిరెడ్డిని నెల్లూరు నుంచి పోటీకి ఆదేశించారు. అయితే నెల్లూరు నుంచి పోటీ చేసేందుకు వేమిరెడ్డి విముఖంగా ఉన్నారు. దీంతో టీడీపీ నేతలు వేమిరెడ్డితో టచ్□లోకి వెళ్లినట్లు సమాచారం. వైసీపీలో మార్పులపై ఫైర్ అయ్యేవారిమీద పెద్దిరెడ్డి, పేర్నినాని సీరియస్ అయ్యారు.

గెలిచే వారికే టికెట్లు ఇస్తారని.. అలా కాదన్నందుకు పనిచేసి చూపించాలని అంతేకాని ఇలా తీవ్ర విమర్శలు సరికాదంటున్నారు. మరోవైపు పేర్నినాని కాపు రాంచంద్రారెడ్డిపై విరుచుకుపడ్డారు. డబ్బు ఉంటే సరిపోదని.. పార్టీ ఎందుకు నో చెప్పిందో తెలుసుకుని మాట్లాడాలని.. జగన్ మీద ఇలాంటి మాటలు మంచివి కాదన్నారు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుంచి పిలుపు వస్తుందంటే చాలు వైసీపీ నేతలు వణికిపోతున్నారు. ఇప్పటికే పార్టీ నుంచి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణయాదవ్, సి.రామచంద్రయ్య, క్రికెటర్ అంబటి రాయుడు పార్టీని వదిలి వెళ్లిపోయారు. మరోవైపు తన సీటు మారిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదంటున్నారు నర్సరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు. అయితే అదే సీట్ కోసం మచిలీపట్నం ఎంపీ బాలశౌరి పట్టుపడుతున్నారు. ఒకవేళ టికెట్ దక్కకపోతే ఆయన జనసేనలో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇలా టిక్కెట్ దక్కదంటే గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో పార్థసారథి పసుపు కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు.

అటు విపక్ష టీడీపీలోనూ సీట్లు ప్రకటించకముందే ప్రకంపనలు మొదలయ్యాయి. ఇప్పటికే తాను పార్టీకి రాజీనామా చేస్తానని ఎంపీ కేశినేని నాని ప్రకటించేశారు. లిస్ట్‌లో తమ పేర్ల కోసం తెలుగు తమ్ముళ్లు ఎదురు చూస్తున్నారు. ఒకవేళ టికెట్ దక్కకపోతే పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారు కొందరు నేతలు.

# అవినీతి మూటగట్టుకున్న టీజీవో అధికారులు

■ అధికార పార్టీకి అండదండగా టీజీవోలు ■ బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలుగా టీజీవోలు వ్యవహరించారని విమర్శలు ■ ఎవరు అధ్యక్షులుగా ఉన్నా అధికార పార్టీకి మద్దతు పలికిన టిజీవోలు ■ పోస్టింగులో అప్పటి మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మద్దతు ■ అధికార పార్టీ మద్దతు ఉండడంతో తమకు ఎదురేలేదని వ్యవహరించిన అధికారులు ■ మంచి పోస్టింగులతో పైరవీలు కొనసాగించిన టీజీవోలు ■ ఉప ఎన్నికలకు టీజీవోల చందాలు ■ కొత్త ప్రభుత్వం రావడంతో పైరవీ అధికారులకు చెక్ ■ ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నం?

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఆవిరి మిగిలిపోయింది. మేధావి వంగమైన తెలంగాణ గెజిటెడ్ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా ఉండి వ్యవస్థను చిత్రం చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత ప్రభుత్వంలో అధికార పార్టీకి దగ్గరగా ఉన్న అధికారులకు చెక్ పెట్టడం ప్రారంభించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగాకొనసాగుతున్న వంకాయలపాటి మమతను బదిలీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మిగిలిన అవినీతి అధికారులపై చెక్ పెట్టేందుకు ప్రభుత్వం వ్యూహం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రం వస్తే రాష్ట్ర పరిపాలనలో తమదైన ముద్ర వేసుకొని తెలంగాణ అభివృద్ధిలో భాగం కావలసిన అధికారులు కేవలం తమ స్వప్రయోజనాల కోసమే వందల కోట్లు సంపాదించి అవినీతిని మూట కట్టుకున్న సందర్భం తెలంగాణలో కనిపిస్తోంది.తెలంగాణ ఉద్యమం ముసుగులో వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల త్యాగాలను పణంగా పెట్టి మంత్రి పదవి చేపట్టిన శ్రీనివాస్ గౌడ్, ఆయన అడుగులకు మడుగులు వత్తి పోస్టింగులు పదవులు అనుభవించిన ఉద్యోగుల సంఘం నాయకులు ఇప్పుడు మళ్ళీ జోకడానికి పరుగు తీస్తున్నారు. ఈ ఉద్యోగ సంఘాల నాయకులు అప్పటి మంత్రి మొన్న జరిగిన ఎన్నికల ఖర్చు నిమిత్తం ఉద్యోగ సంఘాల నాయకులు ఖర్చు పెట్టుకున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు (వంకాయలపాటి మమత) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ తరపున -35 లక్షలు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి (సత్యనారాయణ) శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్)- 30 లక్షలు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ (రవీందర్ రావు) -20 లక్షలు, రోడ్డు వెహికల్ ఇన్స్పెక్టర్ (రవీందర్ గౌడ్) 25 లక్షలు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రంగా రెడ్డి(ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రంగారెడ్డి) డేవిడ్ రవికాంత్ 35 లక్షలు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రంగా రెడ్డి(చంద్రయ్య గౌడ్)-30 లక్షలు, ఖమ్మం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్(గణేష్) 30 లక్షలు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ మహబూబ్ నగర్ (దత్తు రాజు గౌడ్)-35 లక్షలు, (ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్కాజ్ గిరి(విజయ భస్కర్ గౌడ్) 30 లక్షలు, (ఎక్సైజ్ సూపరింటెండెంట్(అరుణ్ కుమార్) 25 లక్షలు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కోశాధికారి( ) (హయత్ నగర్ సి ఐ ) 25 లక్షలుఅలాగే మిగతా శాఖాలలో ఉన్న చిన్న ఉద్యోగ నాయకుల నుండి కలిపి అన్నీ కింది స్థాయి సిబ్బంది నుండి వసూలు చేసిన సుమారు 5 కోట్ల రూపాయలు అర్ధరాత్రి మహబూబ్ నగర్ కు చేరవేసినా లాభం లేకపోయింది. గత రెండు ప్రభుత్వాల్లో అధికార పార్టీకి అండదండగా ఉంటూ మంత్రికి అడుగులకు మడుగులు ఒత్తుతూ క్రీం పోస్టులు సంపాదించిన అధికారుల అవినీతి బయటకు పోకుండా ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇచ్చారు. ఉప ఎన్నికలలో డబ్బుల ఖర్చుకు పోస్టింగులు పోతాయని బయపెట్టి వసూళ్లకు పాల్పడడం, ఇవి కాక పదోన్నతులలో ఎన్నెన్నో అక్రమాలకు తెరలేపడం జరిగింది. హుజూర్ నగర్, నాగార్జునసాగర్, మునుగోడు ఉప ఎన్నికలు జరిగిన సమయంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాలు, కుల సంఘాల సభలు పెట్టడానికి అన్నీ పైసలు సమకూర్చారు. ముసుగులు ధరించి భారత రాష్ట్ర సమితి కార్యకర్తల లాగా ప్రచారం నిర్వహించి, ప్రభుత్వ వాహనాలలో డబ్బులు తరలించారు. పోస్టింగులు పోతాయని బెదిరించి వసూళ్లకు పాల్పడి , కాదన్న వాళ్ళని దూర ప్రాంతాలకు లేదా ప్రాధాన్యత లేని పోస్టులకు పంపించారు.మంత్రి చలవ వల్ల ప్రత్యేక లిస్ట్ ల తో పోస్టింగులు హైదరాబాద్ రంగారెడ్డి లలో తన చెంచా గాళ్ల కు మాత్రమే పోస్టింగ్స్ ఇచ్చారని ఇతర ఉద్యోగ సంఘాలు ఎన్నిసార్లు విమర్శలు చేసిన పట్టించుకోలేదు ప్రభుత్వం.

ఏడు సంవత్సరంలు గా బదిలీలు లేకుండా ఉద్యోగుల ను హింసించి, తన వారికి మాత్రమే పోస్టింగ్స్ ఇవ్వడం వంటి వికృత చర్యల కు పాల్పపడ్డారు. 2014, 2018 ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ గెలిచిన తర్వాత ఎక్సైజ్ కార్యాలయం ముందు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. చివరికి సదరు మంత్రి మహబూబ్నగర్ కు ఇచ్చిన అంబులెన్సులు కూడా చందాలు వసూలు చేసినట్లు అప్పట్లో పుకార్లు షికార్లు చేశాయి. ఇక మంత్రి వస్తున్నారు అంటే వారికి అన్నీ మర్యాదలు ఉండాల్సిందే. ఎక్కడికి వెళ్ళినా వారి అనుచరులను స్థానిక స్టేషన్ చూసుకోవాల్సిందే. లేకపోతే వారికి ఇంకా మూడిందనే చెప్పాలి. ఏదో రకంగా వారిని ఇబ్బంది పెట్టేవారు. అంతవరకు ఎందుకు వీరంతా కలిసి మంత్రి మొన్న జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రచార రథం కూడా ఘనంగా ఉండాలని పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి 42 లక్షలు పెట్టి రెండు బండ్లను సిద్ధం చేసి మహబూబ్ నగర్ కు పంపినట్లు పుకార్లు వినిపించాయి. అవినీతి నిరోధక శాఖ కేసులు ఉన్న వారికి కూడా పదోన్నతులు కల్పించడం లాంటి ఎన్నో తప్పుడు నిర్ణయాలు జరిగాయి. అర్ధరాత్రి కనపకుండా ఉండేలా జి.ఓ. లు తెప్పించుకోవడం లాంటి ఎన్నో తప్పిదాలకు తెరలేపిండు శ్రీనివాస్ గౌడ్. ఇప్పుడు మళ్ళీ వచ్చిన ప్రభుత్వ పెద్దలకు దగ్గర కావడానికి అన్నీ రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వీరి భాగవతం తెలిసి వారిని దూరం పెట్టాలని ఉద్యోగులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇందులోని కొందరు అధికారులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దగ్గరవ్వడానికి వెళ్ళి కలిసి పక్కా కాంగ్రెస్ వాదులమని చెప్పుకొని తిరిగే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గతంలో అవినీతి అధికారులను కాంగ్రెస్ పార్టీ దగ్గరికి రానిస్తే ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి జరిగిన పరాభవమే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యతిరేక పవనాలు వేసే అవకాశాలు లేకపోలేదు.

# అయోధ్య రామ విగ్రహ ప్రతిష్ఠ వేళ..... ఇదో వింత కోరిక

అయోధ్యలో జనవరి 22 వ తేదీన మధ్యాహ్నం 12.20 గంటలకు గర్భగుడిలో రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ఈ అద్భుత క్షణాల కోసం యావత్ భారత దేశమే కాకుండా విదేశాల్లోని హిందువులు కూడా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు.. ప్రతిష్ఠాపన కోసం మొత్తం మూడు విగ్రహాలను తయారు చేయగా.. వాటిలోంచి ఓ విగ్రహాన్ని ఎంపిక చేసినట్టు సమాచారం. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మౌఖిక ఓటింగ్ ద్వారా ఓ విగ్రహాన్ని ఎంపిక చేసినట్టు తెలిసింది. 51 అంగుళాల ఎత్తుతో ఐదేండ్ల బాలుడి రూపంలో విగ్రహం ఉండనుంది. 35 అడుగుల దూరం నుంచి భక్తులు దర్శించుకోవచ్చు. వచ్చే నెల 22న విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. విల్లంబులు ధరించి, కమలంపై కూర్చొని ఉండే బాల రాముడి విగ్రహాలను ముగ్గురు శిల్పులు వేర్వేరుగా రూపొందించారు. అందులోంచి ఒక దానిని తాజాగా ఎంపిక చేశారు. అయితే విగ్రహం ఎంపిక పూర్తయినప్పటికీ దీనిపై పలువురి అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే దాని రూపాన్ని బాహ్య ప్రపంచానికి వెల్లడిస్తారని ఆలయ వర్గాలు తెలిపాయి. కాగా, ఇప్పటివరకు ఉన్న పాత విగ్రహాన్ని అచల మూర్తిగా వ్యవహరిస్తుండగా, కొత్త విగ్రహాన్ని ఉత్సవమూర్తిగా పిలుస్తారు. అయితే ఉత్తర్‌ప్రదేశ్‌లోని గర్భిణీలు కొత్త ఆశతో ఉన్నారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం రోజే తాము ప్రసవించాలని భావిస్తున్నారు. దీంతో ఆ రాష్ట్రంలో ఉన్న ఆస్పత్రులకు వెళ్లి.. తమకు జనవరి 22 వ తేదీనే ఆపరేషన్లు చేసి బిడ్డలను బయటికి తీయాలని కోరుతున్నారు.



ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆస్పత్రుల్లో ఉన్న డాక్టర్లకు.. పేషంట్ల నుంచి కొత్త రకమైన వినతులు వస్తున్నాయి. తమకు అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం జరగనున్న జనవరి 22 వ తేదీన తమకు ఆపరేషన్లు నిర్వహించి.. తమ బిడ్డలకు జన్మనిచ్చేలా చూడాలని కోరుకుంటున్నారు. అందుకోసం సీ సెక్షన్ ఆపరేషన్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నెలలు నిండి ప్రసవానికి సిద్ధంగా ఉన్న వారు తమ డెలివరీ తేదీని జనవరి 22 వ తేదీ వరకు ఆపాలని విన్నవిస్తున్నారు. ఇక జనవరి 22 వ తేదీ వరకు నెలలు పూర్తిగా నిండని వారు కూడా కొంత ముందస్తుగానే.. జనవరి 22 వ తేదీన తమకు ఆపరేషన్లు చేసి బిడ్డలను బయటికి తీయాలని వేడుకుంటున్నారు.

దీంతోపాటు అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం రోజు పుట్టే తమ పిల్లలకు రాముడి పేరు వచ్చేలా పేర్లు పెట్టాలని ఉత్తర్‌ప్రదేశ్‌లోని తల్లులు కోరుకుంటున్నారు. అయోధ్యలో రాముడు కొలువుతీరనున్న సమయం అత్యంత శుభ సమయమని.. ఆరోజు ఎంతో పవిత్రమైందని అక్కడి వారు భావిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా ఇలాంటి అభ్యర్థనలు పెరుగుతున్నాయని ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆస్పత్రుల యాజమాన్యాలు వెల్లడిస్తున్నాయి.

ఇక జనవరి 22 వ తేదీన రామ మందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా 7 వేల మంది అతిథులకు ఆహ్వానాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పంపించింది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు.. సాధువులు, స్వామీజీలు వేడుకలకు హాజరుకానున్నారు. మఅయోధ్య రామమందిరాన్ని నగర సంప్రదాయ శైలిలో నిర్మిస్తున్నారు. 380 అడుగులు పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో 3 అంతస్తులుగా ఆలయ నిర్మాణం కొనసాగుతోంది. ఆలయానికి 392 స్తంభాలు, 44 గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. మొదటి అంతస్తులో శ్రీరామ దర్బార్‌తోపాటు ప్రధాన ఆలయం గర్భగుడిలో బాల రాముడి విగ్రహం ఉంటుంది. ఆలయంలో రంగమండపం, నృత్యం, సభా మండపం, ప్రార్థన, కీర్తనా మండపాలుంటాయి. నాలుగు మూలల సూర్య భగవానుడు, భగవతి, గణపతి, శివుడి ఆలయాలున్నాయి. ఉత్తర భుజంలో అన్నపూర్ణ అమ్మవారి ఆలయం.. దక్షిణ భుజంలో హనుమంతుడి గుడిఉంటుంది. కాగా, ఆలయం నిర్మాణంలో ఎక్కడా ఇనుము ఉపయోగించకపోవడం విశేషం. రోవైపు.. అయోధ్యలో రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జనవరి 16 వ తేదీ నుంచి ప్రారంభమై జనవరి 22 వ తేదీన ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాలతో ముగుస్తుంది.

– సత్య గోపాల్.. హైదరాబాద్

# 2వేల నోట్లను పోస్టాఫీస్‌లో మార్చుకోవచ్చు



రద్దయిన 2వేల నోట్లను మార్చుకునేందుకు ఆర్బీఐ కార్యాలయాల వద్ద జనం క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ కీలక ప్రకటన చేసింది. ఇకపై రద్దయిన 2 వేల రూపాయల నోట్లను పోస్టాఫీసుల ద్వారా కూడా మార్చుకోవచ్చని తెలిపింది. 2016లో నోట్ల రద్దు తర్వాత ప్రవేశపెట్టిన 2వేల నోట్లను ఉపసంహరించుకోవాలని 2023 మేలో ఆర్బీఐ ప్రకటించింది. అయితే ఈ నోట్లు చాలావరకు వినియోగం లేవని, వాటి జీవిత కాలం దాటి పోతున్నందున్నందున వానిటి రద్దు చేయాలని ఆర్బీఐ నిర్ణయించింది. మే 2023 నాటికి చెలామణిలో ఉన్న 2వేల నోట్లలో 97.38 శాతానికి పైగా తిరిగి వచ్చాయి. బ్యాంకు కౌంటర్లలో మార్పిడి లేదా డిపాజిట్ కోసం అనుమతించిన తర్వాత ఆర్బీఐ నోట్లను మార్చుకోవడానికి ఇతర ఛానెల్ లను అందుబాటులోకి తెచ్చింది. తాజాగా పోస్టాఫీసుల్లో కూడా రద్దయిన 2వేల నోట్లను మార్చుకోవచ్చని ఫ్రీక్వెంట్లీ ఆస్కింగ్ క్వశ్చన్ లో ఓ వ్యక్తి ప్రశ్నించగా .. పోస్టాఫీసు లలో ఒకేసారి 20వేల పరిమితి వరకు నోట్లను మార్చుకోవచ్చని లేదా డిపాజిట్ చేయొచ్చని తెలిపింది.

## ఫిబ్రవరి 1 నుంచి కేబుల్ బిల్లు తడిసి మోపెడు..!



ఇంట్లో ఉన్నప్పుడు ఎంటర్టైన్మెంట్ కోసం.. రోజువారీ వార్తలు, ఇతర సమాచారం కోసం టీవీ చానెళ్లు వీక్షిస్తుంటాం.. కరోనా మహమ్మారితో సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్‌ల కాలం వచ్చేసింది. కరోనా వేళ అందరూ వర్క్ ఫ్రం హోం కింద పని చేయడం, లెర్నింగ్ ఫ్రం హోం ద్వారా పాఠాల బోధన అంతా ఆన్ లైన్ లోనే సాగింది. ఆ టైంలోనే అన్ని టీవీ చానెళ్లు మొబైల్ ఫోన్లలో కొన్ని కార్యక్రమాలు ఫ్రీగా అందుబాటులోకి తెచ్చాయి. కానీ, ఇప్పుడు కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోయి సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయ ధరలతోపాటు కంటెంట్ ఖర్చులు పెరిగి పోవడంతో ఆయా టీవీ చానెళ్ల సంస్థలకు ఖర్చులు ఎక్కువయ్యాయి. వాటిని వినియోగదారులపై మోపేందుకు బ్రాడ్ కాస్టర్లు సిద్ధం అయ్యాయి. దేశంలోని ప్రముఖ బ్రాడ్ కాస్టింగ్ సంస్థల్లో జీ ఎంటర్టైన్మెంట్ ఎంటర్ప్రైజెస్, సోనీ పిక్చర్స్ నెట్ వర్క్స్ ఇండియా, వయాకాం 18 సంస్థలు తమ ఖాతాదారుల నెలవారీ టీవీ బిల్లులు పెంచుతున్నట్లు ప్రకటించాయి.భారీగా స్పోర్ట్స్ ఈవెంట్లు ప్రసారం చేసే నెట్ వర్క్ 18, వయాకాం18 డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఇండియా కాస్ట్.. తమ కస్టమర్లపై చానెళ్ల సబ్ స్క్రిప్షన్ చార్జీ 20-25 శాతానికి పెంచనున్నట్లు ప్రకటించాయి. జీ ఎంటర్టైన్మెంట్ 9-10 శాతం, సోనీ 10-11 శాతం పెంచుతున్నట్లు తెలిపింది. డిస్నీ స్టార్ ఎంత చార్జీ పెంచుతున్నట్లు వెల్లడించలేదు. ప్రతిపాదిత చార్జీల పెంపుపై రిఫరెన్స్ ఇంటర్ కనెక్ట్ ఆఫర్ (ఆర్ఐఓ)లో ప్రచురించిన 30 రోజుల తర్వాత పెంచిన సబ్స్క్రిప్షన్ చార్జీలు అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి బ్రాడ్ కాస్టర్ల సబ్స్క్రిప్షన్ చార్జీలు పెరగనున్నాయి.

## జస్ట్ 21 వేలకే కొత్త కారు.. మైలేజ్ కూడా సూపర్..




భారతదేశంలో చాలా ఎలక్ట్రిక్ కార్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో టాటా మోటార్స్ సరసమైన ధరలకు ఇంకా అద్భుతమైన నాణ్యతతో వైడ్ రేంజ్ కార్లను అందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందింది. ఇప్పుడు టాటా మోటార్ ఎలక్ట్రిక్ కార్ల వరుసలోకి మరో కొత్త కారు వచ్చి చేరింది. టాటా పంచ్ ఇప్పుడు టాటా పంచ్ ఈవి కారుగా పరిచయం చేసింది. ప్యూర్ ఎలక్ట్రిక్ ఆర్కిటెక్ట్ ఆధారంగా సరికొత్త టాటా పంచ్ ఈవి ప్రారంభించబడింది. ఈ కారు అధునాతన టెక్నాలజీ ఇంకా ఫీచర్లతో కూడిన కారు.సరికొత్త టాటా పంచ్ ఈవిని కేవలం రూ. 21,000తో బుక్ చేసుకోవచ్చు. ఈ కారు సరసమైన ఎలక్ట్రిక్ కారుగా ప్రాచుర్యం పొందుతోంది.

టాటా పంచ్ ప్యూయల్ కారు ధర రూ.6 లక్షలు. ఇటీవల విడుదల చేసిన టాటా పంచ్ ఈవి ధర ఇంకా వెల్లడించలేదు. కానీ ధర 10 లక్షల రూపాయల లోపు ఉంటుందని అంచనా. ఇందులో వివిధ బ్యాటరీ ప్యాక్ మోడల్ కార్లు అందుబాటులో ఉన్నాయి.ఈ విధంగా సరికొత్త టాటా పంచ్ ఈవీ కారు 300 నుంచి 600 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. 10 నిమిషాల ఛార్జ్ తో 100 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఆన్-బోర్డ్ ఛార్జర్ అండ్ ఫాస్ట్ ఛార్జింగ్ ద్వారా బ్యాటరీని సులభంగా ఛార్జ్ చేయడం సాధ్యపడుతుంది.

ౣ 2+ టెక్నాలజీతో కూడిన సరికొత్త టాటా పంచ్ ఈవి మరో హైలైట్. దీనితో కారుకు మరింత భద్రత, సులభమైన అండ్ సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది.

## అమెజాన్ రిపబ్లిక్‌డే బిగ్ సేల్




ఆన్లైన్ షాపింగ్ దిగ్గజం అమెజాన్ మరోసారి బంపర్ సేల్ ప్రకటించింది. ఈ బంపర్ సేల్లో మొబైల్ ఫోన్స్, టీవీ, ల్యాప్ టాప్, ఫ్రిజ్ వంటి ఎలెక్ట్రానిక్స్పై భారీ డిస్కౌంట్లు ఉంటాయి. అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ త్వరలోనే ప్రారంభం కానుంది.అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ ఆఫర్లను మిగతా కస్టమర్ల కంటే అమెజాన్ సబ్స్క్రైబర్స్ కాస్త ముందుగానే లబ్ది పొందొచ్చు. ఈ గ్రేట్ సేల్ జనవరి 14 నుంచి ప్రారంభం కానుందని తెలుస్తోంది. అయితే అమెజాన్ అధికారికం రిపబ్లిగక్డే సేల్ తేదీలను ప్రకటించలేదు. గత సంవత్సరం జనవరి 15 నుంచి ఈ సేల్ మొదలైంది.ఈ గ్రేట్ సేల్లో స్మార్ట్ ఫోన్స్పై 40 శాతం వరకు డిస్కౌంట్ ఉంటుంది. రూ.10,000 నుంచి రూ.50,000 రేంజ్లో ఉన్న 5జి స్మార్ట్ ఫోన్స్పై ఈ డిస్కౌంట్ ఆఫర్స్ ఉంటాయి. బ్రాండ్స్.. ఈ ఆఫర్లతో కస్టమర్లు మైమరిపించేందుకు రెడీగా ఉన్నారు.ల్యాప్ టాప్స్, స్మార్ట్ వాచీలు 75 శాతం వరకు తక్కువ ధరకు లభిస్తాయి. స్మార్ట్ ఫోన్స్ ఆఫర్స్తో పాటు స్మార్ట్ టీవీ, ఎసి, ఫ్రిజ్, కూలర్, ప్రొజెక్టర్, వాషింగ్ మెషీన్, కిచెన్ చిమ్నీ, మైక్రోవేవ్ ఓవెన్, డిష్ వాషర్, లాంటి పరికరాలపై 65 శాతం డిస్కౌంట్ లభించే అవకాశం ఉంది.

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసిన వారికి మరో 10 శాతం అదనపు డిస్కౌంట్ లభిస్తుంది. పైగా జీరో కాస్ట్ ఆఫర్స్ కూడా ఉన్నాయి. అలాగే కస్టమర్లు తమ పాత ఫోన్లను ఎక్స్ఛేంజ్ ఆఫర్ల కింద పెట్టి కొత్త ఫోన్ తీసుకోవచ్చు. దీంతో ఫోన్ ధర మరింత తగ్గిపోతుంది.

## ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్ పూర్ స్ప్రింగ్ ఫెస్ట్



యొక్క వార్షిక సామాజిక మరియు సాంస్కృతిక ఉత్సవం.2 మిలియన్లకు పైగా ఆన్ లైన్ రీచ్ తో, స్ప్రింగ్ ఫెస్ట్ఆసియాలోని అతిపెద్దసాంస్కృతిక కార్యక్రమాలలో ఒకటి,ఫెస్ట్ పూర్తిగా విద్యా ర్థులచేనిర్వహించబడుతుంది. భారతదేశంలోని 800 కంటేఎక్కు వ ప్రధాన కళాశాలల నుండి ఉత్సా హభరితమైన పాల్గొనేవారు ఈ 3-రోజుల ఉల్లాసంగా మరియు సరదాగా జరుపుకోవడానికిఖరగ్ పూర్ కి వస్తారు.స్ప్రింగ్ ఫెస్ట్ 2023 తన 64వ ఎడిషన్ స్ప్రి ంగ్ ఫెస్ట్ ను 26-29 జనవరి2023న జరుపుకుంది.

డ్యా న్స్ , డ్రామా, సంగీతం, ఫ్యా షన్ మొదలైన వాటితో కూడిన కళాత్మక కార్యక్రమాల శ్రేణిహిచ్ హైక్‌ని స్ప్రి ంగ్ ఫెస్ట్ విజయవంతంగా అమలు చేసింది. భారతీయ నగరాల్లో ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, విశాఖపట్నం, లక్నో , జైపూర్ మరియు చండీగఢ్.పాల్గొనేవారి ఉత్సా హంతో మరియు అంకితమైన ఆర్గనైజింగ్ టీమ్ వల్లన, వీక్షకులు ఆనందించారు.స్ప్రి ంగ్ ఫెస్ట్ 13 విభిన్న శైలులలో విస్తృతమైన ఈవెంట్ లను నిర్వహిస్తుంది, 130కి పైగా పోటీలను కలిగిఉంది, ఇందులో భారతదేశంలోని అత్యు త్తమ ప్రతిభావంతులు మొత్తం రూ 35 లక్షల నగదు బహుమతి కోసం పోటీపడతారు.ఈ సంవత్సరం, మరోసారి, మీ భావాలను ఉత్తేజపరిచేందుకు అనేక కొత్తసంఘటనలు పరిచయం చేయబడ్డాయి మరియు మీ దాగిఉన్న ప్రతిభను వెలికితీయండి.ఈ ఈవెంట్ లు చాలా ఉత్తమమైన వాటికి వేదికగా పనిచేస్తాయి, పాల్గొనేవారికిజీవితకాల అనుభవాన్ని ఆస్వా దించడానికిఅవకాశాన్ని అందిస్తాయి.స్ప్రి ంగ్ ఫెస్ట్ ఆకర్షణలో స్టార్ నైట్ ఎల్లప్పు డూ అంతర్భా గంగా ఉన్నా యి.షాన్, సునిధి, చౌహాన్, విశాల్ శేఖర్, కింగ్, న్యూ క్లియా, ఫర్హాన్ అక్తర్, అమిత్ త్రివేది, శంకర్-ఎహసాన్-లాయ్, సలీం-సులైమాన్, కెకె, ప్రతీక్ కుహాద్, నిఖిల్ డిసౌజా, దిరఘు దీక్షిత్ ప్రాజెక్ట్, అగ్ని మరియు మరెన్నో కళాకారులు గత సంవత్సరాల్లో స్ప్రి ంగ్ ఫెస్ట్ లో డెడ్ బైఏప్రిల్, మాన్యు మెంట్స్ , టెసెరాక్ట్ వంటిశక్తివంతమైన అంతర్జాతీయ ప్రదర్శనలతో కూడిన స్మా రక ప్రదర్శనలు జరిగాయి.గొప్ప సంస్కృతికి సంబంధించిన చరిత్రతో, స్ప్రి ంగ్ ఫెస్ట్ గొప్ప కోలాహలం అవుతుంది

## ఐటిసి సన్‌ఫీస్ట్ నుంచి 100% పేపర్ ఆధారిత ప్యాకేజింగ్




హైదరాబాద్ : ఐటిసి సన్ఫీస్ట్ ఫార్మ్లైట్ అనేది ఐటిసి ఫుడ్స్ నుండి ఆరోగ్యకరమైన బిస్కెట్ల శ్రేణి, 100% వెలుపలి పేపర్ బ్యాగ్ ప్యాకేజింగ్లో, తను కొత్తగా అందిస్తున్న సన్ఫీస్ట్ ఫార్మ్లైట్ డైజెస్టివ్ బిస్కెట్ ఫ్యామిలీ ప్యాక్ను విడుదల చేసింది. ప్యాకేజింగ్ విధానంలో పరిశ్రమలోనే మొదటి ఆవిష్కరణగా, ఈ చర్య బిస్కెట్ విభాగంలో బ్రాండ్ను ట్రెండ్సెట్టర్గా నిలిచేలా చేసింది.

సన్ఫీస్ట్ ఫార్మ్లైట్ పరిశ్రమలో 100% వెలుపలి పేపర్ ప్యాకేజింగ్ను స్వీకరించిన మొదటి బ్రాండ్గా నిలిచింది. డిజైన్ అంశాల అంశాలను అన్నింటినీ ఎంతో జాగ్రత్తగా ఏర్పాటు చేశారు,

పేపర్ ప్యాకేజింగ్ అనేది వినియోగదారు స్నేహపూర్వకంగా, చూపులకు ఆకర్షణీయంగా మరియు సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ సరికొత్త ఆవిష్కరణ ప్లాస్టిక్ను తగ్గించడం, అలాగే వినియోగదారులను తమ రోజువారీ కొనుగోళ్లలో స్థిరమైన ఎంపికలు చేసేలా ప్రోత్సహించడం కోసం, బ్రాండ్ చేసే ప్రయత్నానికి అనుగుణంగా ఉంటుంది. ప్రస్తుతం వినియోగదారులు తమ కొనుగోలు నిర్ణయాలలో ఆరోగ్యం ఇంకా పోషకాహారానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు, అలాగే బ్రాండ్ల విషయంలోనూ పర్యావరణ బాధ్యత కలిగినవాటిని ఎక్కువగా కోరుతున్నారు.

సన్ఫీస్ట్ ఫార్మ్లైట్ ఈ అవసరాన్ని అంగీకరిస్తుంది, అలాగే కొత్త ప్యాకేజింగ్ కంపెనీ విలువైన ప్రాధాన్యతలను అందిస్తుంది.

ఐటిసి ఫుడ్స్ డివిజన్ బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ, మేము చురుకైన, వినియోగదారులను దృష్టి ఉంచుకోవడం, వినూత్నంగా ఉండడం మాత్రమే కాకుండా, ఉద్దేశిత ప్రయోజనంతో కూడా ఉండాలని మేము విశ్వసిస్తున్నాము. 100% కాగితంతో తయారు చేయబడిన మొట్టమొదటి వెలుపలి బ్యాగ్ని ప్రారంభించడం అనేది సుస్థిరమైన ప్యాకేజింగ్ను ప్రోత్సహించడానికి బ్రాండ్ నిబద్ధతలో ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పాలి. వినియోగదారులు కూడా బాధ్యతాయుత ఎంపికల పట్ల మరింత అవగాహన పెంచుకుంటున్నారు, అలాగే వారికి సుస్థిరమైన ప్యాకేజింగ్లో ఉత్పత్తులను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఇది పరిశ్రమలో తొలి తరహా చొరవ, అలాగే ఇతర బిస్కెట్ ఉత్పత్తుల కోసం ఈ ప్యాకేజింగ్ను తగిన సమయంలో స్వీకరించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయన్నారు.

## విందమ్ హాస్పిటాలిటీ ఇంటర్నేషనల్ కం. సారధ్యంలో
## యాదాద్రిలో హరివిల్లు 4 స్టార్ హోటల్

Harivillu Homes
15 Years Of Existance & Still Going Strong

హైదరాబాద్లో స్థాపించబడిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ హరివిల్లు హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా తన హౌసింగ్ వెంచర్ సెగ్మెంట్ ఓపెన్ ప్లాట్ల ని క్రమక్రమంగా విస్తరిస్తోంది. అత్యుత్తమ మౌలిక సదుపాయాలు మరియు అపారమైన శ్రద్ధతో ప్రత్యేకంగా రూపొందించబడిన క్లాస్సీ పెట్టుబడి అవకాశాలను అందించడమే మా ఏకైక నినాదం. హరివిల్లు హోమ్స్ ప్రముఖ స్థానం, ప్లాట్ల యొక్క గొప్ప ఎంపికలు అద్భుతమైన పెట్టుబడి అవకాశాలకు మార్గాలను తెరిచే అనేక సౌకర్యాలతో తెలివైన పెట్టుబడి సూచికకు నిర్దిష్టంగా నిలచిన ఈ హరివిల్లు వైట్ఫీల్డ్స్, సప్తగిరి కాటేజీలు , దత్తాత్రేయ కాలనీ , హరివిల్లు టౌన్షిప్, హరివిల్లు బృందావనం ఫారెస్ట్ నెస్ట్ - ప్రీమియం విల్లాస్ , నెమిలా ఫార్మ్ ప్లాట్లు ,,,నెమిలా డిటిసిపి ఓపెన్ ప్లాట్లు, కొలనుపాక డిటిసిపి ఓపెన్ ప్లాట్లు నిర్వహిస్తోంది. ఈక్రమంలోనే తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యదాద్రి నరసింహుని చెంతనే భారీ ప్రాజెక్ట్ చేపడుతోంది. అంతర్జాతీయ బ్రాండ్తో ఫ్రాంచైజ్ఆసరాతో ఈ ప్రోజక్టు నిర్మాణం కానుంది. లగ్జరీ సౌకర్యాలతో కొండ మరియు సరస్సు చుట్టూ 4 నక్షత్రాల హోటల్ దాదాపు 500 గదులతో నిర్మాణం జరగనుంది. 7.4 ఎకరాల్లో హోటల్ అభివృద్ధి జరుతున్నట్టు నిర్వాహకులు , సంస్థ డైరెక్టర్లు సత్యారెడ్డి మొగిలి, నిర్మల మొగిలి, శ్రీకాంత్ రెడ్డి మొగిలి, ప్రశాత్ రెడ్డి మొగిలి , వినయ్ లు తెలిపారు. హైదరాబాద్, యాదగిరిగుట్ట వరంగల్ హైవేకు ఆనుకుని జరుగుతున్న ఈ నిర్మాణం త్వరలో ప్రారంభించబడుతోందన్నారు.

దీనికి దగ్గరలో ప్రతిపాదిత 100 ఎకరాలు లో పరిమాణ పరిధి 121 చ.యాడ్స్ నుండి ప్లాట్ల అమ్మకాలను ప్రతిపాదించామని ఇందులో తెల్ల చందనం తోట , జామ ప్లాంటేషన్ సీతాఫలం తోట నిర్వహణ జరగుతుందని అన్నారు. 15 సంవత్సరాల ఉచిత నిర్వహణ రాబడి భాగస్వామ్యం 60:40 నిష్పత్తి ప్రకారం ఉంటుందని ఇందులో పిల్లల ఆట స్థలం , అవెన్యూ ప్లాంటేషన్ ఉంటాయని వివరించారు.

## దేశ సంపదలో మూడింట ఒక వంతు స్టాక్ మార్కెట్‌దే



ముంబై స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్న చాలా మందికి మార్కెట్ గురించి పూర్తిగా తెలీదు. కొన్ని విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. భారతదేశ సంపదలో మూడింట ఒక వంతు స్టాక్ మార్కెట్ నుంచే ఉత్పత్తి అవుతోంది. అంటే, మిగిలిన అన్ని రంగాలు ఒక ఎత్తు, స్టాక్ మార్కెట్ ఒక్కటీ ఒక ఎత్తు. ఇండియా బండిని వృద్ధి పథం వైపు నడిపించడంలో షేర్ మార్కెట్లు గేర్లా పని చేస్తున్నాయి.ప్రస్తుతం దేశంలో దాదాపు 8.5 కోట్ల మంది ఇన్వెస్టర్లు ఉన్నారని చాలా మందికి తెలుసు. అయితే, వీరిలో 2 కోట్ల మంది మహిళలేనన్నది చాలా తక్కువ మందికి తెలుసు. 5 కోట్లకు పైగా కుటుంబాలు నేరుగా స్టాక్ మార్కెట్ల ద్వారా పెట్టుబడులు రన్ చేస్తున్నాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎండి తసిఈఓ ఆశిష్ కుమార్ చౌహాన్ చెప్పిన ప్రకారం, భారతదేశంలో సంపదను సృష్టిస్తున్న ప్రతి ముగ్గురిలో ఒకరు స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్. మరో 50 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 100 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగలదని ఆశిష్ కుమార్ చౌహాన్ చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే భారతదేశం 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని చాలా మంది అధికార్లు మంత్రులు అంచనా వేశారు. అయితే, 2023 చివరి నాటికే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మార్కెట్ విలువ 4.34 ట్రిలియన్ డాలర్లకు చేరింది. రిపోర్ట్ ప్రకారం, భారతదేశం 2022లో 15.4 ట్రిలియన్ డాలర్ల సంపదను కలిగి ఉంది.బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ కార్యక్రమంలో మాట్లాడిన చౌహాన్, ప్రపంచం 250 ట్రిలియన్ డాలర్ల సంపదను సృష్టిస్తే, అందులో 30 శాతం భారతదేశం నుంచి ఉంటుందని చెప్పారు. మొత్తం ప్రపంచ జనాభాలో మనది 18 శాతం వాటా యువ జనాభాలో 20-22 శాతం వాటా.

ఇండియన్ క్యాపిటల్ మార్కెట్లు పెట్టుబడిదార్లకు భారీ సంపదను సమకూరుస్తున్నాయని చౌహాన్ అన్నారు. స్టాక్ మార్కెట్లపై ప్రజలకు నమ్మకం బలపడిందని, అందుకే దేశంలో ఇన్వెస్టర్ల సంఖ్య 8.5 కోట్లకు చేరిందని చెప్పారు. అంతేకాదు, 2 కోట్ల మందికి పైగా మహిళలు కూడా మార్కెట్లో పాల్గొంటున్నారని, తమ డబ్బును స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెడుతున్నారని వివరించారు. దేశంలోని 5 కోట్లకు పైగా కుటుంబాలు స్టాక్ మార్కెట్ల ద్వారా పెట్టుబడులు పెడుతున్నాయని, ఈ సంఖ్య భారతదేశంలోని మొత్తం కుటుంబాల్లో దాదాపు 17 శాతమని వెల్లడించారు.

గత 10 సంవత్సరాల్లో, స్టాక్ మార్కెట్ ప్రజల జీవనశైలిని మార్చిందని చౌహాన్ చెప్పారు. బిట్కాయిన్ వంటి క్రిప్టో అసెట్స్ మీదా తన వైఖరిని చౌహాన్ వెల్లడించారు. కంపెనీ లాభాల్లో వాటాను స్టాక్ మార్కెట్ అందజేస్తుండగా, బిట్కాయిన్ వెంట పడడం మూర్ఖత్వమని స్పష్టం చేశారు.

2023 సెప్టెంబర్ నాటికి ఎన్ఎస్ఈ పెట్టుబడిదార్ల సంఖ్య 7 కోట్ల నుంచి 8 కోట్లకు పెరిగింది. 2023 చివరి నాటికి ఈ సంఖ్య 8.5 కోట్లకు చేరుకుంది. ఈ పెట్టుబడిదార్లు దేశంలోని 99.8 శాతం ప్రాంతాల్లో విస్తరించి ఉన్నారు. 90 లక్షల మంది పెట్టుబడిదార్లతో ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. 2023 క్యాలెండర్ ఇయర్లో కనీసం ఒక్కసారైనా ఈక్విటీ డెరివేటివ్స్లో ట్రేడ్ చేసినవారి సంఖ్య ఏడాది ప్రాతిపదికన 31 శాతం పెరిగి 83.6 లక్షలకు చేరుకుంది. క్యాష్ సెగ్మెంట్లో ఈ సంఖ్య వార్షిక ప్రాతిపదికన 0.4 శాతం తగ్గి 2.67 కోట్లకు చేరుకుంది.

### శాంసంగ్ లాక్సీ స్మార్ట్‌ఫోన్ కోసం
## ముందస్తు రిజర్వేషన్



గురుగ్రామ్, : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తన తదుపరి ఫ్లాగ్షిప్ గెలాక్సీ స్మార్ట్ఫోన్ యొక్క ముందస్తు రిజర్వేషన్ ను ప్రకటించింది. ఈ స్మార్ట్ ఫోన్ ఈ నెలాఖరులో ఆవిష్కరించబడుతుంది. ముందుగా రిజర్వ్ చేసుకున్న కస్టమర్లు కొత్త గెలాక్సీ పరికరాలను కొనుగోలు చేయడంపై ముందస్తు యాక్సెస్ మరియు ప్రత్యేక ఆఫర్లకు అర్హులు. శాంసంగ్ ఎక్స్క్లూజివ్ స్టోర్లు, అమెజాన్ మరియు భారతదేశంలోని ప్రముఖ రిటైల్ అవుట్లెట్లలో రూ. 2000 టోకెన్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా కస్టమర్లు ఫ్లాగ్షిప్ గెలాక్సీ ఉపకరణాలను ముందుగా రిజర్వ్ చేసుకోవచ్చు. ముందుగా రిజర్వ్ చేసుకున్న వినియోగదారులు రూ. 5000 విలువైన ప్రయోజనం పొందుతారు. మొదటి గెలాక్సీ ఫ్లాగ్షిప్ను ప్రవేశపెట్టినప్పటి నుండి, శాంసంగ్ వినియోగదారులకు ఫ్లాగ్షిప్ అనుభవాన్ని నిరంతరం మెరుగుపరుస్తుంది మరియు ఆవిష్కరిస్తోంది. తదుపరి తరం ఫ్లాగ్షిప్తో, సంవత్సరాల తరబడి కఠోరమైన పెట్టుబడి ఆధారంగా మెరుగుపరచబడిన పరికరాలను అందిస్తూ, శాంసంగ్ గెలాక్సీ ఇన్నోవేషన్ యొక్క తాజా యుగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మరియు పరిశ్రమలో అగ్రగామిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.శాంసంగ్ తన తదుపరి తరం ఫ్లాగ్షిప్ పరికరాలను జనవరి 17న కాలిఫోర్నియాలోని శాన్ జోస్లో గెలాక్సీ అన్ప్యాక్డ్లో ఆవిష్కరించనుంది.

## ఏథర్ నుంచి సరికొత్త 450 అపెక్స్



భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ, 10 సంవత్సరాల ఏథర్ను స్మరించుకునే ప్రత్యేక ఎడిషన్ స్కూటర్ 450 అపెక్స్ను ఈరోజు విడుదల చేసింది. 450 అపెక్స్ పనితీరుకు పరాకాష్ట, మరియు ఇది దేశంలోని అన్ని స్కూటర్లలో డిజైన్పై కవరును అందిస్తుంది. 450 అపెక్స్తో ఉత్తేజకరమైన కొత్త కలర్ స్కీమ్ మరియు కొత్త ఫీచర్ల హోస్ట్తో పాటు, ఏథర్ 'మ్యాజిక్ ట్విస్ట్'ను ప్రవేశపెట్టింది, ఇది రైడర్కు అత్యుత్తమ సౌకర్యాన్ని అందించే మొట్టమొదటి సిటీ రైడింగ్ ఫీచర్.ఏథర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు సిఈఓ తరుణ్ మెహతా మాట్లాడుతూ, మేము ఏథర్ యొక్క 10 సంవత్సరాలను గుర్తుచేసుకోవడానికి మరియు డిజైన్, పనితీరు మరియు ఆవిష్కరణల సరిహద్దులను పెంచడానికి ప్రత్యేకంగా ఏదైనా చేయాలనుకుంటున్నాము. 450 అపెక్స్ అనేది ఆ ప్రయత్నానికి పరాకాష్ట, ఇక్కడ మేము డిజైన్ మరియు పనితీరు పరంగా 450 ప్లాట్ఫారమ్ను దాని పరిమితికి చేర్చాము. 450 అపెక్స్ భారతదేశం యొక్క వేగవంతమైన థ్రొటల్ ప్రతిస్పందనను కలిగి ఉంది మరియు ఇది నేడు ఉత్పత్తిలో ఉన్న ఏథర్ యొక్క అత్యంత ఉత్తేజకరమైన స్కూటర్. ప్రత్యేకమైన డిజైన్ లాంగ్వేజ్, రిచ్ శాటిన్ కలర్స్ మరియు పారదర్శక ప్యానెల్ 450 అపెక్స్ను రహదారిపై అత్యంత విలక్షణమైన ఎలక్ట్రిక్ స్కూటర్గా మార్చింది. 450 అపెక్స్తో, మేము 'మ్యాజిక్ ట్విస్ట్'ని పరిచయం చేసాము, ఇది సిటీ రైడింగ్ను అత్యంత సౌకర్యవంతంగా మరియు సరదాగా చేసే విఘాతం కలిగించే కొత్త ఫీచర్. 450 అపెక్స్ ఒక ప్రీమియం మరియు అత్యంత కావాల్సిన యంత్రం మరియు దేశవ్యాప్తంగా ఉన్న పనితీరు స్కూటర్ ఔత్సాహికులు దీనిని మెచ్చుకుంటారని మేము ఆశిస్తున్నామన్నారు.

## నో ఫోన్ అగ్రిమెంట్..

స్మార్ట్ఫోన్ వినియోగం అంతకంతకూ పెరిగిపోతోంది. నిద్రలేచింది మొదలు.. రాత్ర పడుకొనేంత వరకూ ఫోన్ వెంట ఉండాల్సిందే. కిచెన్, బెడ్రూమ్, బాత్ రూమ్ అనే తేడా లేకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యుల మధ్య మాటలు తగ్గిపోయాయి. తన ఇంట్లోనూ ఇదే సమస్య ఎదురవడంతో విసిగిపోయింది ఓ మహిళ. దీంతో ఎలాగైనా ఈ సమస్యకు ఫుల్స్టాప్ పెట్టాలనుకుంది. అందుకోసం ఆమె చేసిన పని ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.మంజు గుప్తా అనే మహిళ తన ఇంట్లోని వారంతా స్మార్ట్ఫోన్కు బానిసలయ్యారని గ్రహించింది. వారందరినీ ఎలాగైనా ఈ వ్యసనం నుంచి బయటపడేయాలని ఆలోచించింది. ఇందుకోసం నో ఫోన్ ఒప్పందాన్ని తయారు చేసింది. అది కూడా నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్పై అధికారికంగా తీసుకొచ్చింది. ఉదయం లేవగానే ఫోన్ స్క్రీన్ చూడకుండా సూర్యుడిని చూడటంతో రోజును ప్రారంభించాలనేది మొదటి నియమం. రెండోది.. కుటుంబ సభ్యులంతా కలసి భోజనం చేయాలి. ఆ సమయంలో ఫోన్ అస్సలు వాడకూడదు. కనీసం 20 అడుగుల దూరంలో మొబైల్ని ఉంచాలి. బాత్రూమ్లో ఫోన్ ఉపయోగించకూడదనేది మూడో నియమం.ఏ కారణంతోనైనా ఈ మూడు నియమాలు ఉల్లంఘిస్తే స్విగ్గీ, జొమాటో నుంచి నెల పాటు ఫుడ్ ఆర్డర్ నిషేధం అని స్టాంప్ పేపర్పై గుప్తా వివరంగా పేర్కొంది. ఇక చేసేదేమీ లేక ఆమె కుటుంబంలోని నలుగురు సభ్యులు దానిపై సంతకం చేశారు.

## ఆకర్ష్ ఖురానా టెలిప్లే 'యే షాదీ నహీ హో శక్తి'



వైవిధ్యమైన దర్శకుడు ఆకర్ష్ ఖురానా 90ల నాటి స్మాల్ స్క్రీన్పై ఉల్లాసమైన కేపర్తో తిరిగి వస్తున్నారు . రెండు జంటలు మరియు వారి సంక్లిష్టమైన ప్రేమ జీవితాల చుట్టూ అల్లిన ఈ ఆనందకరమైన టెలిప్లే ఇప్పుడు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని ప్రేక్షకులకు తెలుగులో అందుబాటులో ఉంటుంది. ప్రేమికుడు లక్ష్మణ్ తన లేడీ లవ్ ప్రియా అక్క పల్లవిని ఎన్నారై వరుడికి కట్టబెట్టాలని పన్నాగం పన్నడంతో మొదలయ్యే సిట్యుయేషనల్ కామెడీని వారు కూడా ఇప్పుడు ఆస్వాదించవచ్చు. అతను ప్రియను పెళ్లి చేసుకోవాలని తహతహలాడుతున్నాడు కానీ మొండి పట్టుదలగల పల్లవి పెళ్లికి అంగీకరించే వరకు అలా చేయలేడు. అతని ప్లాన్ సక్సెస్ అవుతుందా లేక మిస్ ఫైర్ అయి మరెన్నో చిక్కులకు దారితీస్తుందా? ప్రజక్తా కోలి, చైతన్య శర్మ, అధార్ ఖురానా, శిఖా తల్సానియా, ఆకాష్ ఖురానా, అసీమ్ హట్టంగడి మరియు గోపాల్ దత్ నటించిన టెలిప్లే ఈ ప్రశ్నలకు అత్యంత వినోదాత్మకంగా సమాధానం ఇస్తుంది.

## బీసీలను విస్మరిస్తే పార్టీలకు రాజకీయంగా ప్రమాదమే

- ఎమ్మెల్యేలుగా అవకాశం దక్కని బీసీలకు ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ అవకాశమివ్వాలి
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆరోగ్యం రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సే పదవులను కాంగ్రెస్ బీసీ లకు కట్టబెట్టాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ అధిష్టానాన్ని కోరారు..కాంగ్రెస్ గెలువు కోసం బీసీ నాయకులు తమ అవకాశాలను సైతం త్యాగం చేసి కాంగ్రెస్ గెలువుకు పాటుబడ్డ విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా బీసీ ల రాజ్యాధికారం కోసం కొనసాగిస్తున్న పోరాటాలకు మద్దతుగా నిలుస్తున్నందుకు దాసు సురేష్ నాయకులకు అభినందనలు తెలిపారు. సాధించాల్సిన భవిష్యత్ కార్యాచరణను కొత్త సంవత్సరంలో మరింత తీవ్ర తరం చేయనున్నామని దాసు సురేష్ తెలిపారు. తదనంతరం దాసు సురేష్ జన్మదిన సందర్భంగా పలువురు ప్రముఖులు , ఉద్యమ నాయకులు , బీసీ నాయకులు , మహిళా నాయకురాళ్లు పెద్ద ఎత్తున బాగ్ లింగంపల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయానికి చేరుకొని అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కన్వీనర్ గుజ్జ కృష్ణ , బీసీ రాజ్యాధికార సమితి గౌరవాధ్యక్షులు దొంత ఆనందం , మహిళా కన్వీనర్ బోనం ఊర్మిళ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారి పద్మావతి , ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న ,రామకృష్ణ , ఉదయ్ నేత , దుర్గేష్ , తదితరులు పాల్గొన్నారు.



# ఒకే దేశం, ఒకే ఎన్నికల సాధ్యాసాధ్యాలు



న్యూఢిల్లీ ఒకే దేశం, ఒకే ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఏర్పాటైన మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ప్రజల నుంచి సూచనలు కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రజల నుంచి జనవరి 15 లోపు వచ్చే సూచనలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. సూచనలు పంపాలనుకున్న వారు ప్యానెల్ వెబ్సైట్ ఓఎన్ఓఈ, జీఓవి. ఇన్ లో పోస్ట్ చేయాలని లేదంటే

- దేశ ప్రజల నుంచి సలహాలు సూచనలు
- స్వీకరించనున్న జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఏర్పాటైన కమిటీ
- మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వం
- ఇప్పటికే లా కమిషన్ అభిప్రాయాలను తీసుకున్న కమిటీ
- జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభిప్రాయాల స్వీకరణకు రంగం సిద్ధం

ఎస్సి-హెచ్ఎల్సి ఎట్ జీఓవి. ఇన్కు మెయిల్ చేయాలని తెలిపింది. గతేడాది సెప్టెంబర్లో ఏర్పాటైన కోవింద్ కమిటీ ఇప్పటి వరకూ రెండు సార్లు సమావేశమైంది.
దేశంలోని 6 జాతీయ, 33 రాష్ట్ర పార్టీలతోపాటు 7 గుర్తింపు పొందని పార్టీల నుంచి ఇప్పటికే జమిలీ ఎన్నికలపై అభిప్రాయాలు కోరింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనపై ఒకరోజు పరస్పర చర్చను కోరుతూ ఇటీవల రాజకీయ పార్టీలకు లేఖ కూడా రాసింది. జమిలీ ఎన్నికలపై లా కమిషన్ అభిప్రాయాలను కూడా కమిటీ ఇప్పటికే తీసుకుంది.
భారత రాజ్యాంగం ఇతర చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం ప్రస్తుతం ఉన్న ఫ్రేమ్వర్క్ను కోవింద్ కమిటీ దృష్టిలో పెట్టుకోనుంది. లోక్సభ రాష్ట్ర శాసనసభలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం కోసం సిఫార్సులు చేయడానికి కోవింద్ కమిటీ ఏర్పాటైంది. గత సమావేశాల్లోనే కీలక నిర్ణయాలు తీసుకుంది ఈ కమిటీ. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభిప్రాయలను స్వీకరిస్తామని చెప్పిన ఈ కమిటీ, తాజాగా సూచనలను ఆహ్వానించింది. జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించే కమిటీలో అధికార, ప్రతిపక్ష నేతలతో పాటు శాసన, న్యాయ, ఆర్థిక నిపుణులకు కేంద్రం స్థానం కల్పించింది. కమిటీలో రామ్నాథ్ కోవింద్తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి, రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, సీనియర్ అడ్వొకేట్ హరీశ్ సాల్వే, లోక్సభ మాజీ సెక్రటరీ జనరల్ డాక్టర్ సుభాశ్ సీ కశ్యప్, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి ఉన్నారు.

## ట్రంప్‌కు భారీ ఊరట- అమెరికా మాజీ అధ్యక్షుడి పిటిషన్ విచారణకు సుప్రీం కోర్టు ఓకే



లండన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున మళ్లీ పోటీ చేయాలని భావిస్తున్న డోనాల్డ్ ట్రంప్ కొలరాడో కోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్పై విచారణ చేపట్టేందుకు అమెరికా సుప్రీంకోర్టు అంగీకరించింది. వచ్చే నెల 8న విచారణ చేపట్టనున్నట్లు ప్రకటించింది. క్యాపిటల్ భవనంపై దాడి ఘటన నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ట్రంప్ అనర్హుడని కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి ఆయన పేరు తొలగిస్తూ గతనెల అక్కడి కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ట్రంప్ న్యాయవాదులు అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొలరాడో కోర్టు తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తిచేశారు. ఒకవేళ కొలరాడో కోర్టును సుప్రీం కోర్టు సమర్థించినట్లయితే ప్రధాన పార్టీ తరఫున అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి ఓట్లు వేయకుండా ఓటర్లను న్యాయవ్యవస్థ అడ్డుకోవటం అమెరికా చరిత్రలోనే మొదటిసారి అవుతుందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడి అర్హతను నిర్ణయించే అధికారం కాంగ్రెస్కు మాత్రమే ఉంటుంది కానీ రాష్ట్రాల కోర్టులకు కాదన్నారు. ఆ విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ట్రంప్ న్యాయవాదులు సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

# ఆ రెండు అధికార పార్టీకేనా..?



- ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన 2 ఎమ్మెల్సీలు
- ఈసీ వేర్వేరు ప్రకటనలతో డీలాపడ్డ విపక్షం
- అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ బిజీ బిజీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసింది. ఈ నెల 29న పోలింగ్ నిర్వహించనున్నారు. కడియం శ్రీహరి , పాడి కౌశిక్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా విజయం సాధించడంతో ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించనున్నారు. స్టేషన్ ఘన్ పూర్ నుండి కడియం శ్రీహరి, హుజూరాబాద్ నుండి కౌశిక్ రెడ్డి భారత రాష్ట్ర సమితి అభ్యర్థులుగా ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఈ రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంది. దీంతో రెండు స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను కాంగ్రెస్ పార్టీ దక్కించుకొనే అవకాశం ఉంది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేయడంతో పాటు వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ ఎన్నికల్లో రెండు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొనే అవకాశం ఉంది.
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్ని ఓట్లు కావాలనే విషయాన్ని ఎలా నిర్ధారిస్తారో ఒక్కసారి చూద్దాం.తెలంగాణ అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 119. మొత్తం ఎమ్మెల్యేల సంఖ్యతో పాటు ఎన్నిక నిర్వహించాల్సిన సభ్యుల సంఖ్యకు ఒక్కటి కలపాలి. ఈ మొత్తం సంఖ్యను భాగించాల్సి ఉంటుంటి. ఆ వచ్చే ఫలితమే ఒక్కో ఎమ్మెల్సీ ఎన్నికకు కావాల్సిన ఎమ్మెల్యేల ఓట్ల సంఖ్యగా మారుతుంది. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో 119 మంది సభ్యుల సంఖ్య. ఎమ్మెల్యే కోటా కింద రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 119 సభ్యులకు రెండు ఎమ్మెల్సీ స్థానాల ఖాళీలను కలిపితే 121 అవుతుంది. ఈ సంఖ్యకు 1 కలపాలి. దీంతో ఈ సంఖ్య 122 అవుతుంది. దీన్ని భాగిస్తే వచ్చే ఫలితమే ఎమ్మెల్సీ స్థానానికి కావాల్సిన ఎమ్మెల్యేల ఓట్ల సంఖ్యగా గుర్తిస్తారు. తెలంగాణలోని రెండు ఎమ్మెల్సీ స్థానాలకు వేర్వేరుగా నోటిఫికేషన్ విడుదల చేసి వేర్వేరుగా పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. సాధారణంగా వేర్వేరుగా కాకుండా ఒకే నోటిఫికేషన్ విడుదల చేస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కో ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకొనే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. రెండు స్థానాలకు వేర్వేరుగా పోలింగ్ నిర్వహించనున్నారు. వేర్వేరుగా ఎన్నిక నిర్వహించడం వల్ల కాంగ్రెస్ పార్టీకి రెండు స్థానాలు దక్కే అవకాశం ఉంది. రెండు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికల నిర్వహణకు రెండు బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఒకటి తెలుపు రంగులో, మరోటి గులాబీ రంగులో బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేయాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ రెండు ఎన్నికలకు సంబంధించి వేర్వేరుగా ఓటరు జాబితాను తయారు చేయాలని కోరింది. కడియం శ్రీహరి రాజీనామా చేసిన స్థానానికి పోటీ చేస్తున్నారా, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామా చేసిన స్థానానికి పోటీ చేస్తున్నారా అనే విషయమై కూడ స్పష్టంగా పేర్కొనాలని ఎన్నికల సంఘం సూచించింది. మరో వైపు ఈ ఎన్నికలకు సంబంధించి వేర్వేరుగా ఎన్నికల అధికారులను నియమించాలని కూడ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఈ విషయమై కేంద్ర ఎన్నికల సంఘాన్ని సమాచారం కోరుతూ అసెంబ్లీ అధికారులు లేఖ రాశారు. ఒకే నోటిఫికేషన్ ద్వారా రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తే ఒక్క ఎమ్మెల్సీ పదవిని దక్కించుకోవాలంటే 39.6 ఓట్లు అవసరం. అలా జరిగితే తెలంగాణ అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య ఆధారంగా భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీకి ఒక్కో ఎమ్మెల్సీ దక్కేది. ప్రస్తుతం వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించడంతో తెలంగాణలోని రెండు ఎమ్మెల్సీ స్థానాలకు 59.5 ఎమ్మెల్యేల ఓట్లు అవసరమౌతుంది. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 64 సభ్యుల బలం ఉంది. ఒక్క ఎమ్మెల్సీ దక్కాలంటే కనీసం 59.5 ఓట్లు దక్కాలి. కాంగ్రెస్ పార్టీకి ఈ ఓట్లున్నాయి. కానీ, భారత రాష్ట్ర సమితికి 59.5 ఓట్లు దక్కే అవకాశం లేదు. కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నారు. దీంతో కాంగ్రెస్ బలం 65కు చేరుతుంది. వేర్వేరుగా ఎన్నికలు నిర్వ హించ దం ద్వారా రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీకే దక్కే అవకాశం ఉందనే అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో కానీ, ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేయడం ద్వారా ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్‌కు దక్కే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

## టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మియాపూర్ డిపో 2లో ఘనంగా వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. అనంతరం విధి నిర్వహణలో అద్భుతంగా పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ వేణుగోపాల్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ....టీఎస్ ఆర్టీస్లో వనభోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులంతా స్నేహపూర్వక వాతావరణంలో కలిసి వనభోజనాలు కార్యక్రమం చేసుకోవడం మంచి పరిణామమని చెప్పారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న మహాలక్ష్మి పథకం అద్భుతంగా అమలవుతుందని తెలిపారు. మహిళలు ఆర్టీసీలో ప్రయాణం చేసేటప్పుడు ఒరిజినల్ గుర్తుంపు కార్డు తీసుకొని సిబ్బందికు సహకరించాలని ఎండీ సజ్జనార్ కోరారు.

## కేసీఆర్‌ను బీజేపీ కాపాడుతోంది : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోసం బీజేపీ రెస్క్యూ ఆపరేషన్ చేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను కాపాడటం కోసమే సీబీఐను వాడుతోందని ఆరోపించారు. కేసీఆర్ తప్పులు బయటపడకుండా బీజేపీ జాగ్రత్త పడుతోందన్నారు. కవిత కేసును కావాలనే తొక్కి పెట్టారన్నారు. బీజేపీ - కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే అని వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తలను సీబీఐ చేతిలో పెట్టారన్నారు. కాళేశ్వరం ఒక డొల్ల ప్రాజెక్టు అని.. కాళేశ్వరంపై న్యాయ విచారణ తప్పదని స్పష్టం చేశారు. బీజేపీ - కేసీఆర్ విధానాలను మేథావులు, న్యాయ కోవిధులు గమనించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణను బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చింది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శలు గుప్పించారు. జూపల్లి శనివారం నాడు జుక్కల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం అప్పుల్లో ముంచిందని ఆరోపించారు. ఈ పదేళ్ల పాలనలో గ్రామాలు, తండాలలో కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఇక్కడి ఎల్లారం తండాకు ఇప్పటి వరకు కనీసం ఎమ్మెల్యే, ఎంపీ రాలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారెంటీలు అమలు చేశామని గుర్తు చేశారు. వంద రోజుల్లో మొత్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.

## బీఆర్ఎస్ నేతలకు ప్రజల మధ్యకు వెళ్లే దమ్ముందా

### టి కాంగ్రెస్ నేత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ వనరులని తొమ్మిది సంవత్సరాల పాటు దొంగిలించిన దొంగలు కేటీఆర్ ,హరీష్ రావు.. అని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీఅ అధికార ప్రతినిధి మృత్యుంజయం అన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మీకు ప్రజల్లోకి వెళ్ళే దమ్ము ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. మీరు చేసిన వాగ్దానాల్లో ఏవైనా అమలు చేశారా..సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుంది..వందరోజుల్లోవు ఆరు హామీలు అమలు చేసి తీరుతం..గత ప్రభుత్వంలో పథకాల పేరుతో ప్రజల నుండి డబ్బులు దండుకుంది మీరు..2020 ,23 సంవత్సరం వరకు ఒక లక్ష పదివేల టన్నుల ధాన్యం రైస్ మిల్లర్ల వద్ద ఉండిపోయింది.. ఇది అతి పెద్ద కుంభకోణం..ఒక్కొక్క రైస్ మిల్లర్ వద్ద వందల కోట్ల రూపాయల రైస్ ఉంది..ఇప్పుడు రైస్ మిల్లర్ వద్ద ధాన్యం లేదు ఏమైపోయినట్లు..రైస్ మిల్లర్ల ద్వారా ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేసింది బిఆర్ఎస్..గంగుల కమలాకర్ బినామీలు రైస్ మిల్లర్ల వద్ద డబ్బులు తీసుకుని ఎన్నికల్లో పంపిణి చేసారు ..కేటీఆర్ బినామీ రైస్ మిల్లర్ల వద్ద డబ్బులు వసూలు చేసి ఆయనకి ఇచ్చారు..తమిళనాడు కి 37 రూపాయలు చేసి రైస్ అమ్మి ఉంటే ప్రభుత్వానికి 30000 వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చేది అని తెలిపారు.

# క్రియాశీలకంగా కేసీఆర్

- ఇక వ్యూహాత్మకంగా అడుగులు
- త్వరలోనే జనంతో మమేకం
- ప్రజా సమస్యలపై పోరు
- పార్లమెంట్ ఎన్నికల వేళ కీలక నిర్ణయం
- సర్కారు విధానాలను తిప్పి కొట్టాలని నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెలరోజులు కాకముందే అధికార పక్షం మరియు ప్రధాన ప్రతిపక్షం నడుమ ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయంగా క్రియాశీలకంగా కాబోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత కేసీఆర్ రాజకీయ వ్యవహారాల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. తుంటికి సర్జరీ కారణంగా విశ్రాంతిలో ఉన్న కేసీఆర్ మరి కొద్ది రోజుల్లోనే ప్రజల్లోకి రావాలని నిర్ణయించారు. లోక్ సభ ఎన్నికలకు కేడర్‌ను సంసిద్ధులను చేసే బాధ్యతలు తీసుకుంటున్నారు. జిల్లాల పర్యటనలకు సిద్ధమవుతున్నారు. ప్రతీ రోజు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండనున్నారు.బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల వేళ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో నిరుత్సాహంతో ఉన్న కేడర్ లో జోష్ తెచ్చేందుకు తానే రంగంలోకి దిగాలని నిర్ణయించారు. అదే సమయంలో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరై ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు కేసీఆర్ సమాయత్తం అవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత పార్లమెంట్ ఎన్నికలు బీఆర్ఎస్, వ్యక్తిగతంగా కేసీఆర్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఈ ఎన్నికలు కేసీఆర్ వర్సస్ రేవంత్ నాయకత్వానికి పరీక్షగా మారనున్నాయి.కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మార్చి 17వ తేదీతో వంద రోజుల సమయం ముగియనుంది. పథకాల అమలు పైన ఒత్తిడి..తమ పాలన పైన చేస్తున్న విమర్శలకు ప్రజల మధ్య నుంచే సమాధానం చెప్పాలనేది కేసీఆర్ ఆలోచనగా తెలుస్తోంది. కేసీఆర్ త్వరలోనే జిల్లాల పర్యటన ప్రారంభిస్తారని పార్టీ ముఖ్యనేత హరీష్ రావు వెల్లడించారు. సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి లో తెలంగాణ భవన్కు వచ్చి ప్రతి రోజూ కార్యకర్తలను కలుస్తారని ప్రకటించారు. ప్రభుత్వం కేసీఆర్ కిట్లపై కేసీఆర్ గుర్తును తొలగించినా తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దులు చేస్తూ వాయిదాలు వేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యల పై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం ఉద్యమం లో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేదని చెప్పుకొచ్చారు.ప్రభుత్వ తీరును చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వానికి అందజేసిన ధాన్యం డబ్బులను, రైతు బంధు పథకం డబ్బులను ప్రభుత్వం వేయలేదని పేర్కొన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఓడిపోయామని హరీష్ వివరించారు. సత్తా ఏమిటో చూపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పెట్టుబడుల వెల్లువ

- తెలంగాణాలో అడుగు పెట్టనున్న వెల్ స్పాన్ గ్రూప్ సిద్ధం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రములో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు వెల్స్పన్ గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసిందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయములో వెల్స్పన్ గ్రూప్ చైర్మన్ బి.కె. గోయెంకా వారి ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. పరిశ్రమల అభివృద్ధికి, పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. వెల్స్పన్ గ్రూప్ చైర్మన్ బి.కె. గోయెంకా మాట్లాడుతూ తమ కంపెనీ భవిష్యత్తులో చందన్ వ్యాలీ పారిశ్రామిక విభాగంలో ప్రారంభించబడిన ఐ టి సేవలలో రూ.250 కోట్ల పెట్టుబడి పెడతామని చెప్పారు. టైర్ 2, 3లలోని ఐటిలను అభివృద్ధిపరిచి ప్రమోట్ చేసేందుకు గాను వికారాబాద్, అదిలాబాద్ జిల్లాల్లోని యువతకు ఉద్యోగాలను కల్పించేందుకు తమ కంపెనీ సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు. ఈ సమావేశములో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఐటి ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, స్పెషల్ సెక్రటరీ డాక్టర్ విష్ణు రెడ్డి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి , వెల్స్పన్ గ్రూప్ హెడ్ (కార్పొరేట్ వ్యవహారాలు) చింతన్ థాకర్,, శ్రీస భార్గవ మొవ్వ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌తో షర్మిల భేటీ

### త్వరలో చంద్రబాబుతో భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైఎస్ షర్మిల ప్రస్తుతం తన కుమారుడి నిశ్చితార్థం పనుల్లో బిజీగా ఉంటున్నారు. ఈ నెల 18వ తేదీన వైఎస్ రాజా రెడ్డి- ప్రియా అట్లూరి నిశ్చితార్థం జరుగనుంది. దీనికి సంబంధించిన పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఫిబ్రవరి 17వ తేదీన వివాహ ముహూర్తంగా నిర్ణయించారు.ఈ నేపథ్యంలో షర్మిల, నిశ్చితార్థ కార్యక్రమాల్లో తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇటీవలే కుటుంబ సమేతంగా, కాబోయే వధూవరులతో కలిసి కడప జిల్లాలోని ఇడుపులపాయలో గల వైఎస్ఆర్ ఘాట్ను సందర్శించారు. తొలి లగ్న, ఆహ్వాన పత్రికను ఘాట్ వద్ద ఉంచి, తండ్రి ఆశీస్సులను తీసుకున్నారు.అనంతరం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో తన అన్న, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి నిశ్చితార్థ ఆహ్వాన పత్రికను అందజేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే ఆమె ఢిల్లీలో కాంగ్రెస్ కండువాను కప్పుకొన్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత రేవంత్ రెడ్డిని కలుసుకోవడం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తన కుమారుడి నిశ్చితార్థం, వివాహ మహోత్సవానికి రావాలంటూ ఆహ్వానించారు. దీనికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.షర్మిల త్వరలో తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడిని కలుసుకుంటారని తెలుస్తోంది. కుమారుడి వివాహ శుభలేఖను అందించడానికి ఒకట్రెండు రోజుల్లో.. హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని చంద్రబాబు నివాసానికి వెళ్లనున్నట్లు సమాచారం.
వైఎస్ రాజా రెడ్డి- ప్రియా అట్లూరిది ప్రేమ వివాహం. కులాంతర వివాహం కూడా. ఉన్నత చదువుల కోసం రాజా రెడ్డి అమెరికాకు వెళ్లినప్పుడు ప్రియా అట్లూరి పరిచయం అయ్యారు. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసింది. వారి ప్రేమ వివాహానికి అటు వైఎస్ షర్మిల- అనిల్ కుమార్ దంపతులు, ఇటు ప్రియ అట్లూరి కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపారు.



# ప్రజాపాలన ముగిసినా.. ఆందోళన వద్దు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాపాలన – అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ఈ రోజుతో ముగిసిందని... కానీ అర్హులు ఎలాంటి ఆందోళన చెందవద్దని... ఇప్పటి వరకు అధికారులు ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు స్వీకరించారని.. ఇప్పుడు ప్రజలు కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులు ఇవ్వవచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి బిగ్ డిబెట్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. ప్రజాపాలన ముగిసినప్పటికీ ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. 'ఇప్పటి వరకు ప్రజాపాలన పేరుతో అధికారులను మీ వద్దకు పంపించాం.. కానీ ఆందోళన చెందవద్దు.. ఇక నుంచి మీరు కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులు ఇవ్వవచ్చు' అని తెలిపారు. అర్హులైన వారు ఇక పైనా దరఖాస్తులు చేసుకోవచ్చునని హామీ ఇచ్చారు. వంద రోజుల్లో తాము ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామన్నారు.రాజకీయ ప్రస్థానంలో కుటుంబం సహకారం ఉంది. తన రాజకీయ ప్రస్థానంలో తన భార్య, బిడ్డ సహకారం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. తన సోదరుల మద్దతు కూడా తనకు పూర్తిస్థాయిలో ఉందని తెలిపారు. తన సోదరులు అధికారులకు ఫోన్లు చేస్తున్నట్లుగా జరిగిన ప్రచారంలో నిజం లేదన్నారు. తన సోదరులు ఏ అధికారులకూ ఫోన్లు చేయడం లేదన్నారు. కొంతమంది అధికారులే తన సోదరుల వద్దకు వస్తున్నారని.. అందుకే ప్రజలు మనల్ని గమనిస్తున్నారని హెచ్చరించానని చెప్పారు. తన సోదరులు కూడా అన్నీ ఆలోచించి నడుచుకుంటారని తెలిపారు.

# మూడు క్లస్టర్లుగా తెలంగాణ

- హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతా అభివృద్ధి : సీఎం రేవంత్ రెడ్డి
- పారిశ్రామిక అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్- 2050: సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 2050 నాటికి తెలంగాణ మొత్తం పారిశ్రామిక వృాఎద్ధి జరగాలనే భవిష్యత్తు లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపొందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ప్రాంతం అర్బన్ క్లస్టర్గా, ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతాన్ని సెమీ అర్బన్ క్లస్టర్గా, ఆర్ఆర్ఆర్ అవతలి ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్గా విభజించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృాఎద్ధి కేంద్రీకృాఎతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృాఎద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలనేది తమ లక్ష్యమన్నారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృాఎద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీ సెక్రెటేరియట్లో భారత పారిశ్రామిక సమాఖ్య (సీఐఐ) ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమావేశమయ్యారు. తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృాఎద్ధికి అనుసరించిన ఫార్ములా ఒకలా ఉంటే.. 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందన్నారు. రాబోయే రోజుల్లో ఇది నెక్స్ట లెవల్ డెవెలప్ మెంట్ కు చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పరిశ్రమల అభివృాఎద్ధికి.. పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తుందన్నారు. పారిశ్రామిక అభివృాఎద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదన్నారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని అనుసరిస్తామని స్పష్టం చేశారు.

**ఫార్మా విలేజీలను డెవెలప్ చేస్తామన్న రేవంత్**

ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను డెవెలప్ చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఓఆర్ఆర్ పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయి. వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని.. వీటికి అందుబాటులో ఉండేలా దాదావు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృాఎద్ధి చేస్తామన్నారు. కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్, హాస్పిటల్స్, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని డెవెలప్ చేస్తామన్నారు. జహీరాబాద్ లో ఐటీ, ఫార్మా, హెల్త్ తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అక్కడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని ఆకాంక్షించారు. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్ లో అపారమైన అవకాశాలున్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృాఎష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తామని, సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. 24 గంటల పాటు తాను ఆఫీసు లేదా క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారు. తెలంగాణలో 35 లక్షల నిరుద్యోగులు రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, వీరిని తాము భారంగా భావించటం లేదన్నారు. వీరందరినీ పరిశ్రమల అభివృాఎద్ధిలో పాలుపంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీల్లో డిగ్రీలు పొందిన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని, పోటీ ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునే సామర్థ్యం వాళ్ల సొంతమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఐటి ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, సిఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాల్లో
# చంద్రబాబు నాయుడు పర్యటన



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు జనవరి 7న ఆదివారం ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించనున్నారు. చంద్రబాబు ఆ రెండు జిల్లాల్లో 'రా కదలిరా' సభలకు హాజరుకానున్నారు. తిరువూరులో అయ్యప్పస్వామి ఆలయం వద్ద, ఆచంటలో ఆచంట–మార్టేరు రోడ్ వద్ద ఈ సభలు జరగనున్నాయి.

చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఇదీ

ఉదయం 9.30: హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసం నుంచి ఎయిర్ పోర్టుకు పయనం. ఉదయం 10 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్ లో పయనం. ఉదయం 11.15కు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు చేరిక

ఉదయం 11.30కు తిరువూరులో అయ్యప్పస్వామి ఆలయం వద్ద బహిరంగ సభకు హాజరు మధ్యాహ్నం 2.30: తిరువూరు సభ ముగింపు. మధ్యాహ్నం 2.45: తిరువూరు నుంచి హెలికాప్టర్ లో పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట పయనం. మధ్యాహ్నం 3.30: ఆచంట చేరిక. సాయంత్రం 4గంటలకు ఆచంట–మార్టేరు రోడ్ వద్ద బహిరంగ సభకు హాజరు సాయంత్రం 6గంటలకు ఆచంట సభ ముగింపు. సాయంత్రం 6.30కు ఆచంట–మార్టేరు రోడ్ నుంచి రాజమండ్ర ఎయిర్ పోర్టుకు పయనం. రాత్ర 8.30: రాజమండ్ర ఎయిర్ పోర్టు నుంచి పయనం.

## చేనేత, హస్తకళల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి అమర్‌నాథ్



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖపట్నంలో చేనేత, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేనేత, హస్తకళల క్యాలెండర్ 2024ను శనివారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృాఎద్ధి సంస్థ (లేపాక్షి), రాష్ట్ర చేనేత కార్మికుల సహకార సంస్థ (ఆప్కో )ఉమ్మడి ప్రయత్నంగా దీనిని రూపొందించారు.ఈ ప్రత్యేకమైన క్యాలెండర్లో ఆంధ్రప్రదేశ్లోని విభిన్న చేనేత హస్తకళల వారసత్వాన్ని హైలైట్ చేస్తూ ప్రతి పేజీలో చిత్రాలు ఉన్నాయి. ప్రతి పేజీలోని క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా, వినియోగదారులు వాటిని ఇ–కామర్స్ ప్లాట్ఫారమ్ల నుండి కొనుగోలు చేయడానికి అవసరమైన లింక్లు, వివరణాత్మక సమాచారాన్ని యాక్సెస్ చేస్తారు.మంత్రి అమర్నాథ్ క్యాలెండర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఇది సంప్రదాయం, సాంకేతికతల అందమైన కలయిక అన్నారు. స్థానిక కళాకారులకు మద్దతు ఇస్తూ మన సాంస్కృాఎతిక వారసత్వాన్ని నిలువుకుంటూ, ఆంధ్రప్రదేశ్ యొక్క సాంస్కృాఎతిక గొప్పతనాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తోందన్నారు.

# కేటీఆర్ తీరు విడ్డూరం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో గతంలో నిర్వహించిన ఫార్ముల రేసు తో ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు ఇబ్బందులు పడ్డారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ అన్నారు.ఫార్ములా రేసుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా గత ప్రభుత్వం ఫార్ములా రేసుల పై అవివేకమైన నిర్ణయం తీసుకుందనీ శనివారం గాంధీభవన్ లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.ఫార్ములా రేసు రద్దు పై కేటీఆర్ అవివేకంతో ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారన్నారు.ఫార్ములా రెసులతో విదేశీ పెట్టు బడులు తీసుకొచ్చామని కేటీఆర్ అవివేకంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు.

# ఏపీలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

- డిమాండ్ల సాధన కోసం సమ్మెకు దిగిన అంగన్‌వాడీలు
- ఎస్మా ప్రయోగించిన ఏపీ ప్రభుత్వం
- అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో గత కొన్ని వారాలుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించింది. అంగన్వాడీలు ఆరు నెలల పాటు సమ్మెలు, నిరసనలు చేపట్టడం నిషేధం అంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తమపై ఎస్మా ప్రయోగించడం పట్ల అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఏపీ ఉపాధ్యాయ సంఘాలు అంగన్వాడీలకు మద్దతు తెలిపాయి. అంగ న్వాడీలపై ఎస్మా ప్రయోగాన్ని ఖండిస్తున్నామని ఉపాధ్యాయ సంఘాల నేతలు పేర్కొన్నారు. సమస్య పరిష్కరించాలంటే ఎస్మా విధిస్తారా? అంటూ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రశ్నించింది. అంగన్వాడీలపై ఎస్మాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది.

# పారిశుద్ధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో మంత్రుల బృందం సమావేశం

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో వారి డిమాండ్లపై మరోసారి చర్చించేందుకు సంబందిత సంఘాల ప్రతినిధులతో శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృాఎందం సమావేశమైంది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృాఎష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృాఎద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సిడిఎంఎ కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ విసి ఎండి గంధం చంద్రుడు తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృాఎద్ధి శాఖ పరిధిలో పనిచేసే పలు కార్మిక సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘాల నాయకులు వి.రవి కుమార్, ఎ. రంగనాయకులు, కె. ఉమామహేశ్వర రావు, జి.రఘురామరాజు, బాబా ఫక్రూఎద్దీన్, వర్రపసాద్, కె. శ్రీనివాసరావు, ఆర్.సత్యం, ఇ. మధుబాబు తదితరులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.



## పానకాల స్వామిని దర్శంచుకోనున్న లోకేష్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ ఆదివారం మంగళగిరి పర్వతంపై స్వయంభువైన పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శంచు కోనున్నారు. సుమారు 20లక్షల రూపాయల విలువైన బంగారు కిరీటాన్ని, అమ్మవారికి హరాన్ని, పంచపాత్రలను లోకేష్ స్వామివారికి బహూకరించనున్నారు. తొలుత దిగువ సన్నిధి లోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి,రాజ్యలక్ష్మీ అమ్మవార్లను ఆయన దర్శంచుకుంటారు. అనంతరం మెట్లమార్గంలోని శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం తీసుకుని కాలినడకన మెట్ల మార్గంలో పానకాల స్వామి ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకుంటారు.

# వైసీపీ గెలిచే స్థానాలు కేవలం 18 నుంచి 20 స్థానాలు మాత్రమే

- టీడీపీలో చేరనున్న నెల్లూరుకు చెందిన ఇద్దరు నేతలు
- మూడవరోజు అడ్రస్ లేని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం
- మీ ఇంటి మహిళకు నువ్వు ఇచ్చే గౌరవం ఇదేనా?
- అంగన్వాడీలపై ఎస్మా చట్టం చెల్లుతుందా?
- జనవరి 13న నియోజకవర్గానికి వస్తున్నా
- నరసాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీకాకుళం నుంచి మొదలుకొని అనంతపురం వరకు అధికార వైసీపీ గెలిచేది కేవలం 18 నుంచి 20 స్థానాలు మాత్రమేనని నరసాపురం ఎంపీ రఘురామకృాఎష్ణ రాజు అన్నారు. పోటాపోటీగా ఉండే 25 స్థానాలలో 15 స్థానాలతో కలువుకొని వైసీపీకి 35 స్థానాలు దక్కుతాయని గతంలో తాను చెప్పానని, ఇక ఇప్పుడు నెల్లూరుకు చెందిన పెద్ద రెడ్లు, గుంటూరుకు చెందిన మంచి వ్యక్తులు టీడీపీ, జనసేన కూటమి వైపు వస్తే వైసీపీ కి మిగిలేది దేవదాసు సినిమాలోని కలయిదని, అనే పాట మాత్రమేనని, ఆ పాటను వైకాపా నాయకులు ప్రాక్టీస్ చేస్తే మంచిదని రఘురామకృాఎష్ణ రాజు ఎద్దేవా చేశారు. శనివారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కాఫీ వ్యక్తిత్వాన్ని, ఆయన దాన గుణాన్ని, ప్రజల్ని ప్రేమించే విధానాన్ని ఆరు రోజుల్లోనే తెలుసుకొని భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు అంబటి రాయుడు వైసీపీ కి గుడ్ బై చెప్పేశారని, మరో వారం, పది రోజుల వ్యవధిలో ఆయన టీడీపీ, జనసేన పార్టీలలో ఏదో ఒక పార్టీలో చేరుతారేమోనని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని తెలుసుకోవడానికి తనకు ఆరు నెలల సమయం పడితే, అంబటి రాయుడు ఆరు రోజులనే అర్థం చేసుకొని పార్టీని వీడారని, బ్యాటింగ్ చేసి రెండు వందల పరుగులు చేస్తాడనుకున్న రాయుడు, హిట్ వికెట్ అయ్యారని కొంత మంది కామెంట్లు చేయవచ్చునని, రాబోయే రోజుల్లో మునిగిపోయే నావ వంటి వైసీపీని వీడాలని అంబటి రాయుడు తీసుకున్న నిర్ణయాన్ని పరిశీలిస్తే, క్రికెట్ లో ఎంత వేగంగా అయితే పరుగులు చేస్తారో అంతే వేగంగా నిర్ణయం తీసుకోవడాన్ని అభినందించాల్సిందేనని రఘురామకృాఎష్ణ రాజు అన్నారు.

టీడీపీలో చేరనున్న నెల్లూరుకు చెందిన ఇద్దరు నేతలు

నెల్లూరు జిల్లాకు చెందిన వైసీపీ శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇప్పటికే ఆ పార్టీని వీడి టీడీపీలో చేరిన విషయం తెలిసిందేనని రఘురామకృాఎష్ణ రాజు గారు గుర్తు చేశారు. ఇప్పుడు మరో ఇద్దరు సనామదేయులు రెండు, మూడు రోజుల వ్యవధిలో టీడీపీలో చేరే అవకాశం ఉందని సోషల్ మీడియాలో చూశానని, వాళ్ళు కూడా వైసీపీని వదిలేస్తున్నారంటే, ఆ పార్టీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చునని రఘు రామకృాఎష్ణ రాజు అన్నారు. రాజకీయాల్లో ఉన్నంత వరకు వైసీపీ లోనే కొనసాగుతానని బాలినేని శ్రీనివాస్ రెడ్డి చెప్పినప్పటికీ, తిట్టమంటే తిట్టలేను, కట్టమంటే కట్టలేనని చెప్పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి బయటపడిపోయారంటున్నారని, కృాఎష్ణదేవరాయలని గుంటూరుకు వెళ్ళమంటే, గుంటూరుకు వెళ్లడం ఇష్టం లేదని చెప్పారని, అమరావతి రైతులకు అంతగా అన్యాయం చేశాక మెడ మీద తలకాయ ఉన్న ఎవరైనా అక్కడి నుంచి పోటీ చేయాలని అనుకుంటారా? అని రఘురామకృాఎష్ణ రాజు ప్రశ్నించారు. గుంటూరు స్థానం నుంచి వైసీపీ తరవున బుద్ధి ఉన్న వారు ఎవరు పోటీ చేయరని, ఒకవేళ పోటీ చేసిన దారుణంగా ఓడిపోవడం ఖాయం అని అన్నారు. ఎవరైనా విజయవకాశాలు మెండుగా ఉన్న టీడీపీ – జనసేన తరవున పోటీ చేయాలని భావిస్తారని, ఆ ప్రాంత అభివృాఎద్ధి కోసం టీడీపీ నాయకత్వం ఎన్నో ప్రణాళికలను అమలు చేసిందని, టీడీపీ తరువున పోటీ చేసే వారు నూటికి నూరు పాళ్ళు విజయం సాధించే అవకాశం ఉందని అన్నారు. గుంటూరులో ఇంత నెగిటివిటీ ఉందని అంబటి రాయుడు అర్థం చేసుకొని అందుకే బయటపడ్డారని, ఇక కృాఎష్ణదేవరాయలు పోటీ చేయడానికి నిరాకరించారని రఘురామకృాఎష్ణ రాజు అన్నారు.

12 గంటల పాటు నిరీక్షించినా కావు రామచంద్రరెడ్డికి దక్కని జగన్ మోహన్ రెడ్డి దర్శనం తాడేపల్లి ప్యాలెస్ లో 12 గంటల పాటు నిరీక్షించిన సీనియర్ శాసనసభ్యులు కావు రామ చంద్రారెడ్డి కి భగవత్ స్వరూపుడైన జగన్ మోహన్ రెడ్డి దర్శనం దక్కలేదని, దీంతో ఆగ్రహించిన ఆయన మీడియా సమక్షంలోనే తాడేపల్లి ప్యాలెస్ కు ఓ నమస్కారం పెట్టి నిష్క్రమించారని రఘురామకృాఎష్ణ రాజు తెలిపారు. పూతలపట్టు శాసనసభ్యుడు ఎమ్మెస్ బాబుని బెదిరించారట అని, అందుకని ఆయన వైసీపీలోనే కొనసాగుతానని చెప్పినట్లు తెలిసిందని అన్నారు. మహా అయితే ఇంకొన్ని వారాల పాటు భయపెడితే భయపెట్టవచ్చునని, ఆ తరు వాత వారు నిజాలని బయట పెడుతారని రఘురామకృాఎష్ణ రాజు అన్నారు.

రెంటికి చెడ్డ రేవడిలా గుడివాడ అమర్నాథ్ పరిస్థితి

మంత్రి గుడివాడ అమర్నాథ్ గారి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైందని రఘురామకృాఎష్ణ రాజు అన్నారు. వైసిపి ని వీడి గుడివాడ అమర్నాథ్ జనసేనలో చేరలేని పరిస్థితి నెలకొందని, గుడివాడ అమర్నాథ్ పరిస్థితి చూసి తన మనసు నొచ్చుకుందని అన్నారు. అమర్నాథ్ కి మరొక చోట సీటు ఇస్తారని అనుకున్నానని, మరోచోట కూడా ఆయనకు సీటు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి తానే సెల్ఫీ ఫోటో ఇచ్చానని చెప్పుకున్న అమర్నాథ్ పవన్ కళ్యాణ్ వీరాభిమాని అని, అయినా ఆయన చేత అన్యాయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి ఎన్నో మాటలు మాట్లాడించారని, జగన్ మోహన్ రెడ్డి నే నమ్ముకున్న అమర్నాథ్ ని ఇలా మోసగించడం దారుణం అని అన్నారు. ఎమ్మెస్ బాబు , బాలినేని శ్రీనివాస్ రెడ్డి తరహాలోనే అమర్నాథ్ కూడా తాను టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా వైకాపాలోనే కొనసాగుతానని చెబితే చెప్పవచ్చునని అన్నారు. అమర్నాథ్ కే ఇలా జరిగిందంటే నమ్ముకున్న నాయకుడికి ఇక క్రెడిబిలిటీ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అమర్నాథ్ గారి పరిస్థితే ఇలా ఉంటే జోగి రమేష్ ని ఏం చేస్తారో తెలియదని, స్పీకర్ స్థాయి పక్కనపెట్టి వందిమాగాదుల స్థాయికి స్పీకర్ తమ్మినేని సీతారాం తగ్గారని, ఇప్పుడు ఆయనకు కూడా షాక్ ఇస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఒక స్థాయికి దిగి వచ్చిన తరువాత కూడా టికెట్ లేదని అని అనడంతో ఆయన అనారోగ్యం పాలయ్యారని తెలిపారు.

## షర్మిల కాంగ్రెస్‌లో చేరడం వెనుక చంద్రబాబు హస్తం

**సజ్జల రామకృష్ణారెడ్డి**



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : షర్మిలకు ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృాఎష్ణారెడ్డి అన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో చేరడం ఏపీ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. షర్మిల ప్రభావం వైసీపీ మీద ఎంత వరకు ఉంటుందనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృాఎష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడం వెనుక టీడీపీ అధినేత చంద్ర బాబు హస్తం ఉందని చెప్పారు. ఆమె కాంగ్రెస్ లో చేరడం వల్ల వైసీపీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు. ఏపీలో కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదని, ఆ పార్టీని తాము పట్టించుకోబోమని తెలిపారు. షర్మిలకు ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు ఉందని అన్నారు.

## జర్నలిస్ట్ కేకే మూర్తి భౌతిక కాయానికి ఘన నివాళులు



సత్తెనపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : అకాల మరణం చెందిన సత్తెనపల్లి సీనియర్ జర్నలిస్టు కోట కృాఎష్ణమూర్తి(67) భౌతిక కాయానికి బంధుమిత్రుల అశ్రునైనాల మధ్య శనివారం అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేత పక్కాల సూరిబాబు, సిపిఎం నేత గద్దె చలమయ్య, సిపిఐ నేతలు నరిశెట్టి వేణుగోపాల్, కంబాల శ్రీనివాస్, జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు, ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మారూరి పుల్లారెడ్డి, ఐజెయు మాజీ సభ్యులు న్యాయవాది మారూరి లింగారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు నందా సాంబశివరావు, జింకా రామారావు, న్యాయవాదులు ఇ.ఎల్లారెడ్డి, బగ్గి నరసింహారావు తదితరులు మూర్తి భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ దాదావు నాలుగు దశబ్దాల పాటు జర్నలిస్టుగా సత్తెనపల్లి అభివృాఎద్ధికి తనవంతు కృాఎషి చేశారని నేటితరం జర్నలిస్టులకు ఆదర్శప్రాయుడంటూ ప్రస్తుతించారు.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
ఆదివారం
7 జనవరి 2024


# సూర్య సినిమా

# రామ్ చరణ్ కోసం ఎఆర్ రెహమాన్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తొలి చిత్రం సెన్సేషనల్ బ్లాక్బస్టర్ 'ఉప్పెన'తో జాతీయ అవార్డును గెలుచుకున్న యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ బుచ్చిబాబు సానతో చేతులు కలిపారు. ఈ సెన్సేషనల్



కాంబినేషన్లో వచ్చే క్రేజీ సినిమా టెక్నికల్ స్టాండర్డ్స్ పరంగా అత్యున్నతంగా ఉండబోతుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై అత్యంత భారీ బడ్జెట్, అత్యంత భారీ స్థాయిలో వెంకట సతీష్ కిలారు నిర్మించనున్నారు. బ్రేకింగ్ న్యూస్ ఏమిటంటే... ఈ మెగా వెంచర్ కోసం, ఆస్కార్-విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు. రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు. బుచ్చిబాబు ఉప్పెన మ్యూజికల్ హిట్, రెండవ చిత్రం కూడా మ్యూజికల్ చార్ట్బస్టర్ కాబోతుంది. ఏఆర్ రెహమాన్ భారతీయ సినిమా చరిత్రలో అత్యంత విజయవంతమైన సంగీత దర్శకుల్లో ఒకరు. దేశవ్యాప్తంగా సంగీత ప్రియులలో మ్యాసీవ్ ఫాలోయింగ్ ఆయన సొంతం. ఆస్కార్ అవార్డును గెలుచుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా సుపరిచితమయ్యారు. రెహమాన్ సంగీతం విశ్వవ్యాప్తం. రెహమాన్ సంగీతం ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం ప్రధాన ఆకర్షణగా ప్రేక్షకులని అలరించబోతుంది.

## నారా రోహిత్ ల్యాండ్‌మార్క్ ప్రారంభం



ప్రతినిధి 2తో గ్రాండ్ కమ్ బ్యాక్ ఇస్తున్న హీరో నారా రోహిత్ తన ల్యాండ్‌మార్క్ 20వ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్న ఈ సినిమాతో వెంకటేష్ నిమ్మలపూడి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అందరినీ ఆకట్టుకునే రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్. పూజా కార్యక్రమాలతో సినిమా లాంచ్ అయింది. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి, విజయ్‌కృష్ణ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కి అందజేశారు. ప్రదీప్ ఎం వర్మ కెమెరా స్విచాన్ చేయగా, ముహూర్తం షాట్కి గౌతమ్‌రెడ్డి క్లాప్ కొట్టారు. తొలి షాట్కి విజయ్‌కృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు. ఈరోజు రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. ఈ చిత్రంలో విర్తి వాఘని కథానాయికగా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషించనున్నారు. యంగ్ అండ్ ప్రామెసింగ్ టెక్నికల్ టీం ఈ చిత్రానికి పని చేస్తున్నారు.

## ముఖ్య గమనిక టీజర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తం శెట్టి హీరోగా పరిచయమవుతున్న సినిమా 'ముఖ్య గమనిక'. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లావణ్య హీరోయిన్గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'ఆ కన్ను చూపుల్లోనా..' పాటకు శ్రోతలనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ టీజర్ను ప్రముఖ దర్శకులు మారుతి విడుదల చేశారు.. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మంచి రెస్పాన్స్తో దూసుకుపోతుంది..ఈ సందర్భంగా.. దర్శకుడు మారుతి మాట్లాడుతూ – "మా బన్నీబాబు కజిన్ విరాన్ హీరోగా నటించిన 'ముఖ్యగమనిక' టీజర్ చూశాను.. చాలా ప్రామిసింగ్గా ఉంది. ఒక మంచి థ్రిల్లర్ బ్యాక్డ్రాప్లో తెరకెక్కిందని తెలుస్తోంది. కానిస్టేబుల్గా విరాన్ క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్గా ఉంది. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణుగారు ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. శివిన్ ప్రొడక్షన్స్లో రాజశేఖర్ నిర్మించారు..డెఫినెట్గా ఈ సినిమా టీమ్ అందరికీ మంచి బూస్టప్ ఇస్తుందని ఆశిస్తున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్" అన్నారు. హీరో విరాన్ ముత్తంశెట్టి మాట్లాడుతూ.. మారుతి గారు మా టీజర్ను రిలీజ్ చేసి ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను, డైరెక్టర్గా, డీఓపీగా వేణు గారితో పని చేయడం ఆనందంగా ఉంది. మా నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను తెరకెక్కించారు. ఫిబ్రవరిలో రిలీజ్ ప్లాన్ చేస్తున్నాంఅన్నారు. నిర్మాత రాజశేఖర్ మాట్లాడుతూ.. మా శివిన్ ప్రొడక్షన్స్ బేనర్లో రూపొందుతున్న ఫస్ట్మూవీ 'ముఖ్యగమనిక' టీజర్ను రిలీజ్ చేసిన దర్శకుడు మారుతి గారికి థాంక్స్. ఆల్రెడీ మా మూవీలోని ఫస్ట్ సాంగ్ 'ఆ కళ్ల చూపుల్లోనా..'కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలానే మా టీజర్కు కూడా మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నానుఅని అన్నారు.



# నాగార్జునతో సినిమా చేయడం నా అదృష్టం



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. నా సామిరంగ సంక్రాంతి కానుకగా జన వరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు విజయ్ బిన్ని విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకు న్నారు. దర్శకుడు కావాలనే పరిశ్రమలోకి వచ్చాను. నువ్వొస్తానంటే నేనొద్దంటానా సినిమా చూసిన తర్వాత అన్నీ క్రాఫ్ట్స్ బాగా చేశారు, కొరియోగ్రాఫర్ కి ఆ గ్రిప్ ఉంటుందని భావించి కొన్నాళ్ళు కొరియోగ్రఫీ వైపు వెళ్లాను. ఇంతకుముందు నాగార్జున గారికి పాటలు చేశాను. సినిమా కూడా చాలా హ్యాపీ గా చేసుకుంటూ వెళ్లాం. దర్శకుడిగా తొలి సినిమాని నాగార్జునతో చేయడం నా అదృష్టం. లేదండీ. నాకు మొదటి నుంచి డైరెక్షన్ పైనే ఆసక్తి వుంది. కొరియోగ్రఫీ కూడా ఎక్కువ స్టొరీ టెల్లింగ్ వున్న పాటలు, మాంటేజస్ చేశాను. సరైన సమయంలో ఈ అవకాశం వచ్చింది. ఎక్కడ ఇబ్బంది లేకుండా అంతా సజావుగా జరిగింది. ముందు నాగార్జున ఒక సినిమా చేయాలని ఆయనకి కథ చెప్పాను. అప్పుడు ఆయన ఈ కథ గురించి చెప్పి ఈ ప్రాజెక్ట్ ని డైరెక్ట్ చేయమని చెప్పారు. అప్పుడు ఈ కథని వోన్ చేసుకొని నా స్టయిల్ లో చేశాను. ఈ సినిమాలో చాలా హైస్ వుంటాయి. వింటేజ్ నాగార్జున గారు కనిపిస్తారు. నేను నాగార్జున గారిని ఎంత డిఫరెంట్ గా చూపించాలని అనుకున్నానో అంత కొత్తగా ప్రజెంట్ చేశానని భావిస్తున్నాను. ఇదొక ఫ్రెండ్షిప్ మూవీ. నరేష్ గారికి నాగార్జున గారంటే పిచ్చి. వారిద్దరిని ఈ కథలో పెడితే బావుంటుందనిపించింది. నరేష్ గారు అద్భుతంగా చేశారు, వీరితో పాటు మరో యంగ్ యాక్టర్ వుండాలి. ఆ పాత్రకు రాజ్ తరుణ్‌ని తీసుకున్నాం. నాగార్జున గారు చాలా హ్యాపీగా వున్నారు. ఆయన ఎంతో మంది దర్శకు లతో పని చేశారు. అందులో నా ప్రత్యేకత ఎమిటనేది నాగార్జున గారు చెబితేనే బావుటుంది. ఆర్టిస్ట్ సపోర్ట్ చేస్తే సినిమాని ఎంత త్వరగా పూర్తి చేయొచ్చో ఈ సినిమాతో నేర్చుకున్నాను. నాగార్జున, నరేష్ రాజ్ తరుణ్ అద్భు తంగా సపోర్ట్ చేశారు. చాలా సర్ప్రైజ్‌లు వున్నాయి. ఆయనకి ఏదైనా చెప్పినా ఒక సెన్స్‌తోనే చెబుతుం టాడని భావించేవారు. ఆయన సపోర్ట్ ని మర్చిపోలేను. ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు సూపర్ హిట్ అయ్యాయి.



## తండేల్ గ్లింప్స్ విడుదల

తండేల్ చిత్ర యూనిట్ ప్రీ-ప్రొడక్షన్ పనుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చాలా హార్డ్ వర్క్ చేసింది. ఇప్పుడు సినిమా షూటింగ్ ప్రాసస్ ని ఆస్వాదిస్తోంది. సినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి, తాజాగాతండేల్ సారాంశాన్ని ఆవిష్కరించి విజువల్ ట్రీట్ను అందించారు మేకర్స్. చేపలు పట్టడానికి సముద్రం మధ్యలో వున్న యువ సామ్రాట్ నాగ చైతన్య పాత్రను పరిచయం చేయడంతో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈపాలి యేట..గురి తప్పేదెలేదేస్...ఇక రాజులమ్మ జాతరే అని చైతు చెప్పిన మ్యాసీ డైలాగ్ అభిమానులకు గూస్బంప్స్ తెప్పించింది. అయితే అనుకోకుండా, వారు పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించినప్పుడు, వారిని కరాచీలోని సెంట్రల్ జైలులో బంధిస్తారు, అక్కడ వారికి కఠినమైన శిక్షలు విధిస్తారు. జైలర్ జాతీయవాదాన్ని ప్రశ్నించినప్పుడు, కథానాయకుడు మా నుండి ఊడిపోనా ఒక ముక్క... మీకే అంతుంటే.. ఆ ముక్కని ముష్టేసిన మాకెంతుటుంది... భారత్ మాతా కీ జై... అని జైలర్ కి తగిన సమాధానం ఇస్తాడు. రాజు ప్రేమికురాలిగా సాయి పల్లవి పోషించిన బుజ్జి తల్లి పాత్రని పరిచయం చేయడంతో గ్లింప్స్ ఆహ్లాదకరంగా ముగుస్తుంది. 126-సెకన్ల క్లిప్ రాజు ప్రపంచం, అతని రెండు విభిన్న పార్శ్వాలను చూపిస్తోంది. ఇది పాకిస్తాన్ తీర రక్షక దళానికి అనుకోకుండా పట్టుబడిన ఓ మత్స్యకారుని గురించి. ప్రేమకథను కూడా చాలా అందంగా ప్రజెంట్ చేశారు. తండేల్ సారాంశం నిజంగా అద్భుతమైనది. ఇది శాశ్వత ముద్రని వేసుకుంటుంది. నాగ చైతన్య మునుపెన్నడూ చూడని రస్టిక్ అవతార్లో కనిపించారు. శ్రీకాకుళం యాసని అద్భుతంగా పలికారు. చైతు ప్రీ-ప్రొడక్షన్కి మంచి సమయాన్ని కేటాయించాడు, ఇందులో మాండలికం,బాడీ ట్రాన్స్ ఫర్మేషన్ లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఆ రావిష్నెస్ని తన ఫిజిక్, డైలాగ్స్లో చూపించారు. సాయి పల్లవి అందంగా కనిపించింది. ప్రేమకథ నెక్స్ట లెవల్ లో వుంది. వీరిద్దరూ కలిసి కనిపించనప్పటికీ, చైతు మాటలు, సాయి పల్లవి ఎక్స్ ప్రెషన్ ద్వారా సినిమాలో వీరిద్దరూ ఎలాంటి కెమిస్ట్రీని పంచుకున్నారో గ్రహించవచ్చు.

## గీతాంజలి మళ్ళీ వచ్చింది ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు



హీరోయిన్ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ కామెడీ మూవీ గీతాంజలి మళ్ళీ వచ్చింది. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్ లో ట్రెండ్ సెట్ చేసిన గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్. ఈ ఏడాది ప్రథమార్థంలో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమాను శివ తుర్లపాటి తెరకెక్కిస్తున్నారు. శని వారం ఈ సినిమాలోని క్యారెక్టర్స్‌ను పరిచయం చేసే ప్రెస్ మీట్ హైదరాబాద్లో జరిగింది. ఈ కార్యక్రమంలో... చిత్ర సమర్పకుడు కోన వెంకట్ మాట్లాడుతూ సాధారణంగా మనకు సముద్రంలో ముత్యాలు దొరుకుతుంటాయి. అలా నాకు అమెరికాలో దొరికిన ఆణిముత్యాలు ప్రవీణ్ లక్కరాజు, శివ తుర్లపాటి, మా లిరిసిస్ట్ శ్రీజో వంటి వారు దొరికారు. నేను షార్ట్ ఫిలిమ్ చేసినప్పుడు నాకు శివ తుర్లపాటి పరిచయం అయ్యారు. అప్పటి నుంచి తనతో జర్నీ చేస్తున్నాను. గీతాంజలి సినిమా చేసే సమయానికి నేను 45 సినిమాలకు వర్క్ చేసి ఉన్నాను. కమర్షియల్ సినిమాల ప్రవాహంలో కొట్టుకుపోతున్నప్పుడు ఏదైనా కొత్తగా చేయాలనిపించి చేసిన సినిమాయే గీతాంజలి. శ్రీనివాస్ రెడ్డి నా దగ్గరకు రాజ్ కిరణ్‌ని తీసుకొచ్చాడు. హారర్ మూవీగా ఉన్న ఆ కథను కామెడీ హారర్‌గా మార్చాను. ఆ సమయంలో బలువు సినిమాలు రిలీజ్ అయ్యింది. ఆ సినిమాకు నేను వర్క్ చేశాను. ఆ మూవీలో కీలక పాత్ర చేసిన అంజలి పెర్ఫామెన్స్ నచ్చటంతో గీతాంజలి సినిమా కోసం అప్రోచ్ అయ్యాం. అలా సినిమా టేకాఫ్ అయ్యింది. గీతాంజలి మూవీ ఓ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. గీతాంజలి మూవీ చేయటానికి మరో కారణం ఎంవీవీ సత్యనారాయణగారు. అంజలి, శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ అందరూ ఎంతో ఇష్టంగా చేసిన సినిమా గీతాంజలి. సీక్వెల్ గీతాంజలి మళ్ళీ వచ్చింది విషయానికి వస్తే సుజాత సిద్ధార్ద్ ఎంతో అడ్వాంటేజ్ అయ్యారు. అలాగే ప్రవీణ్ లక్కరాజు సంగీతం ఎసెట్ అయ్యింది. ఈ సీక్వెల్ రావటానికి పదేళ్లు పట్టింది. గీతాంజలి 2ను అమెరికాలో చేద్దామని అనుకున్నాను. కానీ టెక్నికల్, ప్రాక్టికల్ అంశాల కారణంగా సినిమాను ఊటీకి మార్చి చేశాం. సత్య, సునీల్, రవికృష్ణ, రాహుల్ మాధవ్, అలీ సినిమాకు అడిషన్స్ అయ్యారు. సినిమాను ఏ ఎక్స్‌పెక్టేషన్స్‌తో అయితే ఆడియెన్స్ చూడటానికి వస్తారో దాన్ని మించి ఎంజాయ్ చేస్తారు. భాను కిరణ్, నందు రైటింగ్ పరంగా అద్భుతమైన డైలాగ్స్ రాశారు. సినిమాను అందరూ ఎంజాయ్ చేసి చేశారు. మా శివకు గీతాంజలి మళ్ళీ వచ్చింది చాలా పెద్ద బ్రేక్ అవుతుంది. తను టాలీవుడ్‌లో ఫెంటాస్టిక్ డైరెక్టర్‌గా నిలుస్తారు. సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

## సీరత్‌కి లక్ కలిసిరావడం లేదు

మోడల్ గా, డాన్సర్ గా సీరత్ కపూర్ కెరీర్ ను ఆరంభించి హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు రన్ రాజా రన్ సినిమా తో వచ్చిన విషయం తెల్సిందే. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు దక్కించుకుంది. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో టాలీవుడ్ లో ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకోలేక పోయింది.
ఇప్పటికి కూడా ఈ అమ్మడు సిరీస్ లు లేదా ఫోటో షూట్స్ ద్వారా వార్తల్లో నిలుస్తూనే ఉంది. బాలీవుడ్ లో ఈ అమ్మడు సెలబ్రెటీ వేడుకల్లో పాల్గొనడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంఇ. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా తన ఫోటోలు షేర్ చేసి వార్తల్లో నిలిచింది. స్విమ్మింగ్ పూల్ లో సాయం సంధ్యా సమయంలో ఈ అమ్మడు బికినీలో స్విమ్ చేస్తూ కనిపించింది. బికినీ ఫోటోలతో అభిమానులను కుర్రకారును కవ్విస్తోంది. ఇంత అందంగా ఉన్న సీరత్ కపూర్ కి దక్కాల్సిన స్థాయిలో ఆఫర్లు దక్కలేదు అనేది చాలా మంది అభిప్రాయం.
స్విమ్మింగ్ పూల్ లో సాయం సంధ్యా సమయంలో ఈ అమ్మడు స్విమ్ సూట్లో కనిపించింది. అభిమానులను కుర్రకారును కవ్విస్తోంది. ఇంత అందంగా ఉన్న సీరత్ కపూర్ కి దక్కాల్సిన స్థాయిలో ఆఫర్లు దక్కలేదు అనేది చాలా మంది అభిప్రాయం. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే తప్పకుండా ముందు ముందు అయినా ఈ అమ్మడు సినిమాల్లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి అన్నట్టుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.
సోషల్ మీడియాలో సీరత్ కపూర్ బికినీ ఫోటోలు తెగ వైరల్ అవుతున్న నేపథ్యంలో టాలీవుడ్ లో ఈమెకు మళ్లీ ఛాన్స్ దక్కేనా అంటూ చాలా మంది ఆసక్తిగా మాట్లాడుకుంటూ ఉన్నారు.

## సైంధవ్‌లో చాలా యూనిక్ క్యారెక్టర్ చేశాను

విక్టరీ వెంకటేష్ 75 మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ సైంధవ్. వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల వస్తోంది. వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ చిత్రంతో తెలుగులో పరిచయం అవుతున్నారు. నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం జనవరి 13న గ్రాండ్ గా విడుదల కానుంది.



ఈ నేపథ్యంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ విలేకర్ల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. ప్రతి నటుడు ఒక మంచి కథ కోసం ఎదురుచూస్తాడు. నేను కూడా అలా సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూశాను. అది 'సైంధవ్ తో కుదిరింది. చాలా ఆసక్తికరమైన కథ ఇది. వెంకటేష్ గారితో కలసి పని చేయడం ఎవరికైనా ఒక డ్రీం. ఆయనతో కలసి పని చేయడం చాలా అనందంగా వుంది. నేను ఎప్పుడూ విలన్, హీరో పాత్ర అని చూడలేదు. పాత్ర ఆసక్తికరంగా ఉందా లేదా అనేదే ముఖ్యం. కొన్ని సార్లు పాజిటివ్ రోల్స్ కంటే నెగిటివ్ రోల్స్ లో పెర్ఫార్మ్ చేసే అవకాశం ఎక్కువగా వుంటుంది. సైంధవ్ లో దర్శకుడు శైలేష్ చాలా యూనిక్ రోల్ ని డిజైన్ చేశారు. నటించడానికి చాలా అవకాశం వున్న పాత్ర. ఈ విషయంలో దర్శకుడు శైలేష్ ప్రేరణ ఇచ్చారు. నా నటనకు వేరే ఎవరో డబ్బింగ్ చెప్పడం కూడా నాకు ఇష్టం వుండదు. పాత్రలో ఆ డెప్త్ రాదు. ఇందులో నాది హైదరాబాది పాత్ర. హిందీ, కొంచెం తెలుగు రెండూ మాట్లాడే పాత్ర. ఆ పాత్రకు నేను డబ్బింగ్ చెబితేనే న్యాయం జరుగుతుంది. భాషని, భావాన్ని అర్థం చేసుకొని చెప్పాను. ఏదైనా కొత్త భాష నేర్చుకున్నప్పుడు మొదట్లో కొంత కష్టంగానే వుంటుంది. భాష గురించి తెలుసుస్తున్న కొద్దీ అది సులువైపోతుంది. నాకు ప్రాంప్టింగ్ మీద నమ్మకం లేదు. ఎంత కష్టమైన నా డైలాగులని నేర్చుకుని చెప్పడమే ఇష్టం. సైంధవ్‌లో కూడా అలా ప్రతిది నేర్చుకొని చెప్పాను. చాలా తెలుగు సినిమాలు చూశాను. వెంకటేష్ గారు చేసిన ఫ్యామిలీ సబ్జెక్ట్ చూస్తుంటాను. ఆయన హిందీలో చేసిన అనారి సినిమా కూడా చూశాను. ప్రతి నటుడిని నుంచి నేర్చుకోవాల్సినది చాలా వుంటుంది. వెంకటేష్ చాలా కూల్‌గా వుంటారు. ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. లొకేషన్‌కి వచ్చిన ముందే డైలాగ్స్ అన్నీ నేర్చుకొని వస్తారు. యాక్షన్ సీన్స్‌లో చాలా రిస్కులు తీసుకున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044